ఆదివారం

ఆంధ్రప్రభ

11 సెప్టెంబర్ 2016

జియో... ఇది ఆరంభమే!

mohan
PUBLICATIONS
Mohanpublication.com

ఆధ్యాత్మిక, జ్యోతిష, వాస్తు, ఆయుర్వేద,
మంత్రశాస్త్ర, స్మార్త గ్రంథములకు
మోహన్ పబ్లికేషన్స్
కోటగుమ్మం, అజంతా హోటల్ ఎదురుగా,
రాజమహేంద్రవరం – 533101.

grantha nidhi
THE TREASURE OF PAGES
FIRSTEVER TELUGU FREE E-BOOKS
DOWNLOADING WEB PORTAL
www.granthanidhi.com
Granthanidhi.blogspot.in

అటువైపు ఓ చూపు..!

ఎట్టకేలకు టాలీవుడ్‌లో మంచి గుర్తింపునే సంపాదించుకుని ముందుకు సాగిపోతున్న లావణ్యత్రిపాఠి కోలీవుడ్‌లో కూడా పేరు తెచ్చుకోవాలని ఆశిస్తోంది. 'అందాల రాక్షసి', 'దూసుకెళ్తా' చిత్రాలు టాలీవుడ్‌లో ఆమెకు అనుకున్నంత గుర్తింపును ఇవ్వలేకపోయినా 'భలే భలే మగాడివోయ్', 'సోగ్గాడే చిన్నినాయన' చిత్రాలు ఒక్కసారిగా ఎనలేని క్రేజ్‌ను తెచ్చిపెట్టాయి. దాంతో ఇప్పుడామెకు వరుస అవకాశాలు వెతుక్కుంటూ వస్తున్నాయి. ఇటీవలే విడుదలైన 'శ్రీరస్తు శుభమస్తు' మంచి కలెక్షన్లు రాబట్టడంతో పాటు అభినయపరంగా ఆమెకు మంచిమార్కులే లభించాయి. ప్రస్తుతం తెలుగులో వరుణ్‌తేజ్ సరసన 'మిస్టర్' చిత్రంలో నటిస్తున్న ఆమెను నూతన చిత్రాల్లో తీసుకునేందుకు పలువురు దర్శక, నిర్మాతలు చర్చలు జరుపుతున్నట్లు సమాచారం. మరోపక్క దీపం ఉండగానే ఇల్లు చక్కబెట్టుకోవాలన్న చందాన తమిళంలో కూడా బిజీ కావాలని ఆమె కోరుకుంటోంది. ఇందులో భాగంగా తెలుగు కథానాయకుడు సందీప్ కిషన్ తమిళంలో నటిస్తున్న 'మాయావన్'అనే చిత్రంలో లావణ్యానే కథానాయికగా నటిస్తోంది. సి.వి.కుమార్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ చిత్రంలో ఆమె సైక్రియాటిస్ట్ పాత్రలో కనిపిస్తుందని సమాచారం. ఈ పాత్రను ఎంతోబాగా మలిచారని, కౌన్సిలింగ్ సమయంలో వాళ్లు ఎలా మాట్లాడుతారన్న అంశాన్ని పాత్ర కోసం దగ్గరగా పరిశీలించానని, ఇంతవరకు తాను చేసిన పాత్రలకు భిన్నంగా ఈ పాత్ర ఉంటుందని ఆమె చెబుతోంది. తప్పకుండా ఈ పాత్ర తనను తమిళ ప్రేక్షకులకు దగ్గర చేస్తుందని ఆమె ఎంతో నమ్మకంతో ఉంది.

చాలామంది తారలు వివాహానంతరం కొన్నేళ్లు నటనకు దూరం కావడం, అన్ని బాధ్యతలు ఒక కొలిక్కి వచ్చిన తర్వాత మళ్లీ నటన వైపు దృష్టి సారించడం చూస్తున్నదే. అయితే కొందరు తారలు మాత్రం వివాహానంతరం ఎక్కువ గ్యాప్ తీసుకోకుండానే నటన పట్ల ఆకర్షితులై సినిమాలలో నటిస్తుండటం తెలియంది కాదు. ఈ కోవలో నిన్నా, మొన్నటివరకు కథానాయికగా తెలుగు, తమిళ భాషలలో ఓ వెలుగువెలిగిన స్నేహ వివాహానంతరం అంతగా గ్యాప్ తీసుకోకుండానే మళ్లీ సినిమారంగంపై దృష్టి నిలిపారు. ఇప్పటికే 'ఉలవచారు

బిజీ అవుతున్న స్నేహ!

బిర్యాని', 'సన్నాఫ్ సత్యమూర్తి' వంటి చిత్రాలలో నటించిన ఆమె తెలుగు, తమిళ భాషలతో పాటు దక్షిణాదిలో ఎక్కడ అవకాశాలు వచ్చినా చేసేందుకు సై అంటున్నారు. ఇందులో భాగంగా మలయాళంలో మమ్ముట్టి నటిస్తున్న 'గ్రేట్ ఫాదర్' చిత్రాన్ని ఆమె అంగీకరించింది. ఇక తమిళంలో శివకార్తికేయన్, నయనతార జంటగా మోహన్‌రాజా దర్శకత్వంలో రూపొందుతున్న చిత్రంలో ఓ ముఖ్యపాత్రలో స్నేహ కనిపించనుందట. స్నేహ కెరీర్‌లోనే నిలిచిపోయే విధంగా ఈ పాత్ర ఉంటుందని అంటున్నారు.

\- శ్రీరామ్

ఆదివారం ఆంధ్రప్రభ

లోపలి పేజీల్లో...

కార్టూన్స్.....................................4

ఆలోచనామృతం...........................5-6

ప్రాచీనవిజ్ఞానం...7

చైతన్యం.....................................12

వికాసం......................................13

నవ్వులతెర............................14-15

స్పెషల్ స్టోరీ 16-17

యాత్ర..................................18-19

కథ 20-22

ఇది నిజం...................................23

చిన్నారి.............................24-25

మీకుతెలుసా ?............................27

మంచీ-చెడు.............................28

వాస్తు సిరి................................29

సాహితీ-సమీక్ష....................30-31

"క్రమబద్ధతను పాటించకుండా సంపద పరాక్రమం లేకుండా విజయం ఉపకార గుణం లేకుండా పేరు ఆధ్యాత్మిక జ్ఞానం లేకుండా ముక్తి లభించవు".

కవర్ స్టోరీ.........................8-12

రిలయన్స్ అంటే ఓ విశ్వాసం, ఓ భరోసా... హిందీలో జియో అంటే జీవించు అని... మొత్తం మీద రిలయన్స్ జియో అంటే నమ్ముతూ బతికేయమని...! అంతేకాదు... జియో అంటే ఇటలీలో చిన్న పిల్లలకు పెట్టే ముద్దుపేరు కూడాను. రిలయన్స్ కుటుంబంలో సరి కొత్తగా అడుగుపెట్టిన 'జియో'కి గ్రాండ్ వెల్‌కమ్ లభించేందుకు ఆ పేరు కూడా ఓ కారణమంటే అతిశయోక్తి కాదు. రిలయన్స్ అధినేత ముఖేష్ అంబానీ దాదాపు 15 యేళ్ల తరువాత మళ్లీ భారత టెలీకాం మార్కెట్లోకి పడిలేచిన కెరటంలా దూసుకు రావడానికి 'జియో' ఓ వేదికగా ఉపయోగపడింది. ఆధునిక ప్రపంచంలో అత్యంత ఆదరణ పొందుతున్న 4జీ డిజిటల్ టెక్నాలజీని పుణికి పుచ్చుకుని టెలికాం టారిఫ్‌లకు సరికొత్త నిర్వచనం చెబుతూ రియో తన ప్రస్థానం ప్రారంభించింది. ప్రస్తుత మార్కెట్లో లభిస్తున్న డేటా టారిఫ్‌లలో పదోవంతు మాత్రమే చెల్లించమంటూ భారీ ఆఫర్‌తో దుమ్మురేపింది. సెప్టెంబర్ 5 నుంచి డిసెంబర్ వరకు తమ 4జీ సేవలను ఉచితంగా అందుకోవచ్చని సగటు భారత యువకుడ్ని ఆకాశంలో ఎత్తి కూర్చోబెట్టింది. దీని పనితీరు.. భవితవ్యం ఇంతకు ముందులానే పడకేస్తుందా... లేక మళ్లీ రిలయన్స్ తన విశ్వాసాన్ని నిలబెట్టు కుంటుందా అన్న దానిపై ముఖచిత్ర కథనం మీకోసం....

● మీ మెయిల్

ఆసక్తికరమైన కవర్‌స్టోరీ

ఈవారం ఆగస్టు28,2016 ఆదివారం అనుబంధంలో 'మానవతా భక్షకులు, నకిలీ గోసంరక్షకులు బాగుంది. ఇలాంటివాళ్లు ఉన్నారంటే నిజంగా నమ్మలేకపోయాం. నరేంద్రమోడీగారు అన్నట్టు ముందు ఇలాంటి వారిని కఠినంగా శిక్షిస్తేనే ఈ సమాజం మారుతుంది. మన దేశం బాగుపడుతుంది.

- పసునూరి శ్రీనివాస్, మెట్‌పల్లి

సాటిలేని పకోడి

ఈవారం అనుబంధంలో పకోడీ రుచిని ఆస్వాదిస్తూ చిలకమర్తివారు పకోడీల గురించి చమత్కారంగా చెప్పిన పద్యాలు నోరూరించాయి. కోడి రుచిని చవిచూడాలని వేడిన బ్రాహ్మణులకు బ్రహ్మప్రత్యామ్నాయంగా పకోడీ తయారుచేసే మంత్రాన్ని ఉపదేశించాడనీ, కమ్మగా కరకరలాడుతూ నోరూరిస్తూ, అమృతతుల్యమైన పకోడీకి సాటివచ్చేది ఏదీలేదని, చక్కని రుచి పుట్టించే ఏ పదార్థానికైనా ఆయా వ్యాధిగ్రస్తులకు వాడకుండా నిషేధం ఉంటుందని, పకోడీని అందరూతినవచ్చని, బాణపు దెబ్బ తిన్న లక్ష్మణుడికీ, పాలసముద్రంలో హాలాహలాన్ని దిగమింగిన కంఠంలో నిలుపుకున్న శివునికీ ఆ సమయాలలో పకోడీలు ఉంటే బాగుండేదని లక్ష్మీనర సింహం గారు సహజరుచి గల పకోడీకి అదనపు రుచులు దట్టించారు. ఈ కథనాన్ని అందించిన రామకృష్ణగారికి ధన్యవాదములు.

-సరికొండ శ్రీనివాసరాజు, వనస్థలిపురం

చిన్నారులను మెప్పిస్తున్న 'చిన్నారి'

ప్రతి ఆదివారం అనుబంధంలో చిన్నారి మా చిన్నారులకు చాలా బాగా నచ్చుతుంది. సెంటర్‌స్ప్రెడ్‌లో ఇగాత్‌పురీ గురించి విహారంలో ఎన్నో విషయాలు తెలుసుకున్నాం. బ్యాక్ కవర్‌మీద ఇచ్చిన అతిపెద్ద గుహలో దాగి ఉన్న ఎన్నో విషయాలు తెలుసుకున్నాం. ఆదివారం ఆంధ్రప్రభకు ధన్యవాదములు.

- నీలిమ సబ్బిశెట్టి, రాజానగరం

కవిత బాగుంది

ఈవారం కవితలలో నియోగి గారు రాసిన 'సత్యాలతో ప్రయాణించే కవిత'బాగుంది. కవిత్వానికి సత్యాన్వేషణే ముఖ్యమనీ, చుట్టూ జరిగే సంఘటనలకు కవి స్పందన ఎలా ఉండాలో కూడా చక్కగా చెప్పారు. జీవితాన్ని అన్ని కోణాల నుంచి పరిశీలిస్తూ సత్యాలను ఆవిష్కరించడమే కవి ప్రయాణమని వివరించారు. రచయితకు ధన్యవాదాలు.

- శాంతమూర్తి, హైదరాబాద్

మీ అభిప్రాయాలు కింది చిరునామాకు తెలియజేయగలరు.

ది ఎడిటర్, ఆంధ్రప్రభ ఆదివారం అనుబంధం
జూబ్లీహిల్స్ చెక్‌పోస్ట్, హైదరాబాద్ - 500033.
ఇ-మెయిల్ ఐ.డి.: sundayprabha@gmail.com


రైల్వే బడ్జెట్ ఇకపై సాధారణ బడ్జెట్ లోనే


అదేంటో సార్! బాకీ చేసిన వాడు బాజాప్తా తిరుగుతుంటే.. వాళ్ల కొరకు మనం మారు వేషం తిరగాల్సి వస్తున్నది...
బ్యాంకు


మాల్యాను వెంటాడుతున్న బ్యాంకులు - న్యూస్
ఎంత వెంటాడినా కింగ్ ఫిషర్ ఖాళీ బీరు సీసాలు తప్ప.. మరేవీ దొరకట్లేదు సార్
బ్యాంకులు


మీరు ఇచ్చిన లిస్ట్ ప్రకారం జిల్లాకో రూపం చొప్పున వెళ్లిపొమ్మన్నాడట.. ఇక కైలాసం వెళ్తానంటున్నడు

ఆదిశంకరుడు అల్పసంతోషి

ఒక బిల్వార్చనయేని వీడెరుగునో, ఒకొక్కటే ఒంటి మీ
దికి నిన్నేడులు వచ్చి ఒక్క శివరాత్రింగాని వీడుండునో
మొకమేలాగున జెల్లి వాదెరచెడిన్ మోక్షమ్ము నిమ్మంచు నే
టికి నా మ్రొక్కిన మ్రొక్కె చాలుననుకొంటే తప్ప మృత్యుంజయా!

తా॥ బిల్వార్చన అంటే ఏమిటో తెలియదు. ఒంటిమీదికి ఇన్నేళ్ళొచ్చినా శివరాత్రి అంటే ఏమిటో తెలియదు. అయినా సరే హరహరా మోక్షం ఇవ్వు అని అడగడానికి వీడికి నోరెలా వచ్చింది అని అనుకోకుండా నోరుతెరిచి అడిగిందే చాలునని తృప్తిపడతావు గదయ్యా మృత్యుంజయా!

ఈ పద్యం మాధవపెద్ది బుచ్చిసుందరరామశాస్త్రిగారు రచించిన మృత్యుంజయా శతకం లోనిది. లోకనీతిని ప్రస్తావిస్తూనే దైవనీతి ఇందుకు భిన్నంగా ఎలా ఉంటుందో వివరించారు. లోకంలో ఎవ రైనా..ఎవరినైనా.. ఏదైనా.. ఫేవర్ చేయమని అడగాలంటే అవతలి వ్యక్తికి నచ్చే విధంగా మనం మసలుకోవాలన్నది లోకాచారం. సొంత వ్యవహారాన్ని జాగ్రత్తగా సాధించుకునేవారు అనుసరించే సంప్రదాయం. ఈ విషయంలో దేవుడికీ, మనిషికీ తేడాలేదని సామాన్యుల దగ్గర్నుంచి రాజ్యాధికారాలు నెరిపే వారి వరకు, పామరుడు మొదలు పండితుల వరకు అంతా నమ్ముతారు.

పెద్దవారిని, పాలానాధికారిని, పసివాణ్ణి, రోగానపడినవాణ్ణి, దేవుణ్ణి చూసేందుకు వెళ్ళేటప్పుడు ఉత్తచేతులతో వెళ్ళకూడదన్నది పెద్దలు చెప్పినమాట. పెద్దవారు అంటే మనకన్నా వయసులోపెద్దవారు, సామాజికంగాపెద్దహోదాలో ఉన్నవారు అని అర్థం. పైన చెప్పిన చిట్టాలో ఉన్న వారిలో ఎవరిని చూడ డానికి వెళ్ళినా తృణమో, ఫణమో పట్టుకెళ్ళాలన్నది జనం చెప్పే మాట. భగవద్గీతలో కృష్ణుడు కూడా పత్రం, పుష్పం, ఫలం, తోయం (ఆకుకానీ, పూలుకాని, పండుకాని, నీరుకాని) ఏది ఇచ్చినా ఆనందంగా పుచ్చుకుంటానన్నాడు. ఈ మాట వల్ల దేవుడు కూడా ఏదో ఆశిస్తాడు అన్న లోకుల ఆలోచనకు అఫీషియల్ స్టాంప్ వేసినట్లయింది. కానీ నిజానికి అదికాదు. ఏదైనా ఇస్తే తప్ప మనసు నిండదనుకునే వారి కోసం చెప్పిన మాట అది. అలా చేయదలచుకున్న వారైనా ఆడంబరంగా, ఆర్భాటంగా బహుమానాలు ఇవ్వనవసరంలేదని ఆకో, నీరో, పువ్వో, పండో ఏది ఇచ్చినా పుచ్చుకుంటాను. అనవసరంగా ప్రయాసపడకండి అనే సందేశాన్ని ఆ శ్లోకం ద్వారా అందించాడు కృష్ణుడు. ''పరిదానమిచ్చితే పాలింతువేమో.. రొక్కమిచ్చుటకు నేను ముక్కంటి చెలికాను'' అని అన్నాడు త్యాగయ్య. దాంతో దేవుడు కూడా లంచం ఆశిస్తాడేమో అన్న స్మెల్ అందులో కనబడుతోందన్నారు దేవుడు అంటే గిట్టనివాళ్ళు. కానీ త్యాగయ్య ఆంతర్యం అది కాదు. నాలాంటి వాణ్ణి కాపడానికి లంచం కావాలటయ్యా నీకు ఎందుకని వేగంగా రావు అని ఎకసెక్కా లాడుతూ తమాషాగా ఆటపట్టించాడు త్యాగయ్య. మముబ్రోవమని చెప్పవే సీతమ్మతల్లీ అని రామదాసు అంటాడు. అంటే దేవుడు సిఫారసులుంటే త్వరగా పట్టించుకుంటాడు అన్న లోకనీతి అందులో అంతర్లీనంగా కనబడుతోందన్నారు మరికొందరు. నిజానికి రామదాసు ఆంతర్యం అదికాదు. సిఫారసులేకుండా పనిచేయలేకపోతున్నావా? ఒక మాట చెప్పించుకోమంటావా? అని రాముణ్ణిచమత్కారవంతంగా ఎత్తిపొడుస్తూ అన్నమాట అది.

తెలుగుదేలయన్న...

భగవద్గీతలో కృష్ణుడు కూడా పత్రం, పుష్పం, ఫలం, తోయం (ఆకుకానీ, పూలుకాని, పండుకాని, నీరుకాని) ఏది ఇచ్చినా ఆనందంగా పుచ్చుకుంటానన్నాడు. ఈ మాట వల్ల దేవుడు కూడా ఏదో ఆశిస్తాడు అన్న లోకుల ఆలోచనకు అఫీషియల్ స్టాంప్ వేసినట్లయింది. కానీ నిజానికి అదికాదు. ఏదైనా ఇస్తే తప్ప మనసు నిండదనుకునే వారి కోసం చెప్పిన మాట అది. అలా చేయదలచుకున్న వారైనా ఆడంబరంగా, ఆర్భాటంగా బహుమానాలు ఇవ్వనవసరం లేదని ఆకో, నీరో, పువ్వో, పండో ఏది ఇచ్చినా పుచ్చుకుంటాను. అనవసరంగా ప్రయాసపడకండి అనే సందేశాన్ని ఆ శ్లోకం ద్వారా అందించాడు కృష్ణుడు.

దేవుడిని చూడలేదు అని అనవద్దు. కష్టకాలంలో మీకు సాయం అందించిన ప్రతీ ఒక్కరూ దేవుడి ప్రతిరూపమే ●

మాధవపెద్దిగారి పద్యంలో కూడా లోకనీతి కనిపించినా దేవుడి మీద చమత్కారాలు వేయడానికి దాన్ని వాడుకోలేదు. ఒక్కనాడైనా బిల్వార్చన చేయనివాడు, ఒక శివరాత్రినాడైనా శివుడికి అభిషేకం చేసి, ఉపవాసం ఉండి, జాగరణ చేయనివాడు శివా నాకు మోక్షమివ్వు అని ఏ మొహం పెట్టుకుని అడుగుతాడు? అని ఆలోచించకుండా శివా మోక్షమివ్వు అని అడిగిందే చాలులే అని తృప్తిపడిపోయి ఆదరించే దేవుడి వయ్యా నువ్వు అని ప్రశంసించాడు. శివుణ్ణి మెప్పించడానికి ఏవేవో చేసేయాలని మనం మనం అనుకోవడమే కానీ అలా చేయాలని ఆ రూట్లోంచే వచ్చి అడగాలని శివుడు ఎన్నడూ ఎలాంటి ఆంక్షలూ పెట్టలేదు. ప్రీతినైనా, ప్రాణభీతినైనా, కలిమిచేతనైనా ఏ రీతి కొలిచినా ఆనంద పడిపోతూ కోరిన కోరికలు తీర్చడం ఒక్కటే ఆ బోలాశంక రుడికి తెలుసు. లోకనీతి వేరు. దైవనీతి వేరు. మెహర్బానీ చేయకుంటే లోకంలో పనులు జరగవుగానీ.. దేవుడి దగ్గర అలాంటివేవీ అక్కర్లేదు.

దేవుణ్ణి ప్రసన్నం చేసుకోడానికి అని ఎవ్వరూ ప్రత్యేకించి బయ ల్దేరనక్కర్లేదు. శివుడి పరీక్ష అగ్నిపరీక్షకన్నా భయంకరమైనదనీ, ఒక పద్ధతిగా ఉండకపోతే ఆయనకు ఉగ్రం వస్తుందని అనుకుని ఆయన కన్నా ముందు మనమే ఊగిపోయి జంతువులను బలిపెట్టనక్కర్లేదు. దేవుడు ఎప్పుడూ ప్రసన్నంగానే ఉంటాడు. మనం విడిగా మంచి చేసుకోడానికని ప్రయత్నించనక్కర్లేదు. తాను సృష్టించిన జీవిని తాను సృష్టించిన మనిషితో చంపించేంత అవసరం ఆయనకేమొచ్చింది. కావాలనుకుంటే ఆయనే చంపేయగలడు కదా! పైగా లయం డిపా ర్ట్మెంట్ ఆయనదే కదా! ఏమిచ్చినా, ఏమీ ఇవ్వకపోయినా ఆనంద పడిపోయే చిదానంద మూర్తి శివయ్య. ఆనందతాండవం ఆయన శైలి. ప్రత్యేకంగా ఆయనను మురిపించేందుకు, మైమరపింప జేసేందుకు ఏమీ చేయనవసరంలేదు. మనుషులు అలా ఉండరు. పశువులదీ అదే పరిస్థితి. కాబట్టి వాటిని మేతపెట్టి మచ్చిక చేసుకోవాలి. ఒక బిస్కెటైనా వెయ్యకపోతే ఇంటి కుక్క కూడా తోకాడించదు. గంపె డంత తవుడు గంపలో బెట్టక, చన్ను బట్టనీదు తన్ను బఱ్ఱె అని వేమన కూడా చెప్పాడు. ఇది లోకరీతి. దేవుడి పద్ధతి అలా ఉండదు అని చెప్పడానికే మాధవపెద్దిగారు ఈ అద్భుత పద్యం మనకు అందిం చారు.

ఎంతవారైనా దాసులే!

పసిడి గలుగువాని బానిస కొడుకులు
వయో వృద్ధా: తపో వృద్ధా: జ్ఞాన వద్ధా: బహుశ్రుతా:
ఇత్యేతే ధనవృద్ధస్య ద్వారే తిష్ఠంతి కికరా:



తా॥ వయోవృద్ధులు, తపోవృద్ధులు, జ్ఞానవృద్ధులు, విద్యాధికు లు అంతా ధనికుడి ఇంటి గుమ్మం ముందు కింకరులే!

ఈ శ్లోకం సుభాషిత రత్న భాండాగారం నుంచి సేకరించినది. నారాయణ రామూ ఆచార్య ఈ గ్రంథాన్ని సంకలన పరిచారు. ఇలాం టి మాటనే మన వేమన కూడా అన్నాడు.

కులము గలుగువారు, గోత్రము గలవారు
విద్యచేత విఱ్ఱవీగువారు
పసిడి గలుగు వాని బానిస కొడుకులు

అంటే పెద్దకులంలో పుట్టినా, గొప్ప వంశంలో పుట్టినా, పెద్ద చదు వులు చదివి పాండిత్యం వెలగ బెట్టినా అంటే విద్యామదం, ఆభిజాత్య అహంకారం ఎంత ఉన్నా.. సంపన్నుడి ముందు సాగిలాపడాల్సిన వారే కదా అంటాడు. అంటే శ్రీమంతుడి ముందు జీహుజూరులు చేసే వారే గొప్పవారిగా సమాజంలో గుర్తింపు పొందుతారని వేమన మాటలకు అర్థం. వంగి వంగి సలాములు చేసేది సామాన్యులుకాదు. అంతా గొప్పవారే! కానీ వారి గొప్పతనమేమైంది. రాజ్యాధికారం గల వారికి పాదాక్రాంతమైంది. మహాభారతంలో భీష్మాచార్యుడు కురు పితామహుడు. అందరి పాపాలు కడిగే గంగాదేవి కుమారుడు. లోకా నికి విష్ణుసహస్రనామాలు ఉపదేశించిన వివిధ వేద విజ్ఞానవేత్త. ఆయ నను సమకాలీన సామ్రాట్టులు ఎంతగానో గౌరవించారు. సాక్షాత్తు శ్రీమన్నారాయణుడే అయిన కృష్ణపరమాత్ముడు కూడా భీష్ముని మహనీయుడిగా కీర్తించాడు. ఆయన నోరు తెరిస్తే తిరుగుండేదికాదు. అయినా తాను విడిచిపెట్టిన అధికారాన్ని పరోక్షమార్గంలో చేతిలోకి తీసుకోకుండా పాలనావ్యవస్థ నుంచి పక్కకు తప్పుకోవడంతో దుర్యో ధనుడి లాంటి వారి మాటకు కట్టుబడి మహాభారత యుద్ధం చేయాల్సి వచ్చింది. ఎంతో బాగా యుద్ధం చేస్తున్నా పాండవ పక్షపాతం చూపి స్తున్నావని దుర్యోధనుడు నిష్ఠూరాలాడితే తలవం చుకుని భరించాల్సి వచ్చింది. అలాగే లోకానికి నీతులు చెప్పి నీతికోవి దుడు అనిపించు కున్న విదురుడు కూడా దుర్యోధనుడికి బాబాయి అయి ఉండి కూడా దుర్యోధనుడి తిరస్కారాలకు తలవంచవలసి వచ్చింది. ద్రోణాచా ర్యుడు, కృపాచార్యుడు వంటి అస్త్రవిద్యా తప స్సులు దుర్యోధనుడి ఉప్పు తిన్న నేరానికి నోరెత్తలేని స్థితిలో బతక వలసి వచ్చింది. మన చదువులు, మన అనుభవాలు, వయసు తెచ్చిన పెద్దరికాలు ఏవీ మనని మనంగా నిలబెట్టడానికి ఉపయోగపడవు. రోజులు గడవడా నికి, సంసారం నడుపుకోడానికి, డబ్బున్న మహారాజును ఆశ్రయిం చాల్సిందే! దేహీ అని చేయి చాచాల్సిందే! శ్రీకృష్ణదేవ రాయలు భువన విజయం అనే సాహిత్యపరిషత్తును ఏర్పాటుచేసి అష్టదిగ్గజాలను పోషించాడన్న ఖ్యాతిని సంపాదించుకుంటే అక్కడ కవిత చెప్పి కవులు కాసులు సంపాదించుకుని కీర్తి గడించారు. కవిసార్వభౌముడు శ్రీనాథుడు ఎన్నో రాజాస్థానాలలో కవితలు చెప్పాడు. కంచుఢక్క బద్ద లు కొట్టించి కనకాభిషేకం చేయించుకున్నాడు. రాజుల సభలే లేకపోతే ఈ కవులు ఏమై ఉండేవారో!

పసిడి గలిగిన వానికి బానిస కొడుకుగా ఉండడానికి పోతన, త్యాగరాజు వంటి కొందరు ఇష్టపడలేదు. వారూ చరిత్రలో నిలిచిపో యారు. కానీ బతికున్నంతకాలం నానాకష్టాలు పడ్డారు.

ఎంత నేర్చినా ఎంత జూచినా ఎంత వారలైనా కాంత దాసులే అని త్యాగయ్య అన్న మాట అందరికీ అనుభవంలో ఉన్నదే! దానిలాగే పై శ్లోకంలో కవిగారు చెప్పిన మాట కూడా లోకంలో జరుగుతున్నదే! డబ్బు అవసరంలేకపోతే మనిషికి ఆకలే లేకపోతే చదువులెందుకు? ఉద్యోగాలెందుకు? జీతవేతనాల కోసం యాతన లెందుకు? పైవాడు నానా మాటలంటున్నా పడి ఉం డడం ఎందుకు?

- డా.వంగల రామకృష్ణ
సెల్ నెం. 9618233601

● జీవితం అనే ప్రయాణంలో మంచి స్నేహితులు తోడుంటే ఆయాసం తెలియదు

విజ్ఞానార్జనకే కర్మలు, చర్యలు

ప్రాచీన విజ్ఞానాన్ని తెలుసుకుంటూ, అర్థం చేసుకుని, విశ్లేషించి, అవగాహన చేసుకుంటూ ముందుకు సాగే పథంలో ఒక్క నిమిషం ఆగి ప్రాచీన భారతీయ శాస్త్రవేత్తల ఆలోచనా విధానాన్ని ఒక్కసారి స్మరించుకోవాల్సి ఉంటుంది. ఎందుకంటే, ఆనాటి శాస్త్రాలలో, ప్రాచీనగ్రంథాలలో పలురకాల ఆలోచనలు కనిపిస్తాయి. కొన్ని ఈనాడు అద్భుతమనిపిస్తాయి. మరికొన్ని ఈనాడు పనికి రానివి. అవి ఆకాలం నాటి వారి చాదస్తాన్ని సంకుచితత్వాన్నీ సూచిస్తాయనిపిస్తాయి. కానీ ప్రపంచంలో ఏ నాగరికతలోనూ, ఏ ధర్మంలోనూ, ఏ మతంలోనూ చూసినా అద్భుతమైన ఆలోచనలుంటాయి. సంకుచితత్వం ఉంటుంది. దాన్లోంచి మంచిని తీసుకోవటం, ముందుకు సాగటమే పని. ఎందుకంటే, ప్రస్తుతం మన నాగరీక సమాజంలో కూడా మంచి ఉంది. చెడు ఉంది. భావి తరాల వారు ఎలాగయితే మనలోని మంచినే చూడాలి అని మనం ఆకాంక్షిస్తామో, అలాగే మనం కూడా మన పూర్వీకులు గొప్పతనం చూడాలి. వారి ఔన్నత్యాన్ని గ్రహించాలి. బలహీనతలను అర్థం చేసుకుని ముందుకు సాగాలి. ఈ దృష్టితో ప్రపంచంలోనే అతి ప్రాచీనమైన వేదాన్ని పరిశీలిస్తూంటే అమోఘమైన ఆలోచన విధానం మనకు స్పష్టంగా తెలుస్తుంది.

వేదంలో మనకు యజ్ఞయాగాదులు, కర్మకాండలు, భక్తిస్తోత్రాలు నడుమ మణిమాణిక్యాల్లాంటి ఆధ్యాత్మికపుటాలోచనలు కనిపిస్తాయి. ఈనాడు సమాజంలో ప్రచారంలో ఉన్న పలు సిద్ధాంతాల బీజాలు వేదంలో కనిపిస్తాయి. ఈనాడు తత్వవేత్తులు వివరించే జ్ఞానకాండ, కర్మకాండ వంటివన్నీ వేదంలో అంతర్లీనంగా కనిపిస్తాయి. ఎలాగయితే నదులు ఏదిశలో ప్రయాణించినా సముద్రంలో మిళితమవటమే అంతిమ లక్ష్యమో, అలాగే ప్రతి చర్య, ప్రతికర్మ ఫలిత విజ్ఞానార్జనమే అన్నది వేద ఋషుల నమ్మకం. ప్రతి కర్మకూ ఫలితం ఉంటుంది. ఫలితాన్ని బట్టి దైవం స్వర్గమో, నరకమో వ్యక్తికి నిర్ణయిస్తుందన్న ఒక నమ్మకం సమాజంలో కనిపిస్తుంది. దీనికి బీజం వేదంలో ఉంది. వేదఋషులు అత్యంత ఆనందమైన స్థితిని అనుభవించారు. అది వెలుగు లోకం అన్నారు. ఆ వెలుగు లోకం స్వర్గం అయింది. చెడు పనులకు నరకం లభిస్తుంది. నరకం చీకటి. అది అజ్ఞానం. ఇలాంటి బీజరూపంలో వేదంలో ఉన్న భావనలు పురాణాలలో సామాన్య ప్రజలకు చేరువ అయ్యేందుకు వారికి అర్థమయ్యే ప్రతీకల రూపంలో ప్రదర్శించారు. వేదంలో మోక్ష ప్రాప్తికి ఓ వైపు యజ్ఞకర్మకాండలను సూచిస్తే, మరో వైపు ప్రజ్ఞానం, జ్ఞానార్జనను సూచించారు. ఈరెండు వేర్వేరు మార్గాలలో ప్రయాణంలా అనిపించినా రెంటి గమ్యం ఒక్కటే. అయితే కాలక్రమేణా యజ్ఞ అర్థం మారటంతో, సమాజ స్వరూపం మారటంతో, యజ్ఞస్థానాన్ని పూజలు, క్రతువులు ఆక్రమించాయి. జ్ఞానం, భక్తి, తపస్సు ఓవైపు మోక్షమార్గాలు కాగా మరోవైపు పూజలు, తత్సంబంధిత క్రతువులు మోక్షమార్గాలయ్యాయి. ఈ రెండింటిలో ఏదీ తక్కువ కాదు. దేనికదే సాటి.

కానీ ఆధునిక సమాజంలో తర్కం ద్వారా గ్రహించిన దానికి ఉన్న ప్రాధాన్యం విశ్వాసం ద్వారా అనుసరిస్తున్న కర్మలకు ఉండటం లేదు. వారిని చులకన చేయటం, హేళన చేయటం, ఎత్తిపొడవటం వంటివి సాగుతున్నాయి. ఇందుకు భిన్నంగా ప్రాచీన భారతీయ సమాజంలో తర్కం, మీమాంస రెండూ ఒక దానితో ఒకటి, విభేదించటం కాక పరస్పరం సహకరించుకుంటూ సత్యాన్వేషణలో ముందుకు సాగాయి. తర్కంలో ప్రతి దానికీ కారణం వెతకటం ఉంటుంది. మీమాంసలో మేధామథనం ఉంటుంది. ఈ రెంటి ఆధారంగా ప్రాచీన విజ్ఞానాన్వేషణ ఎదిగింది. అంటే ఇప్పటి సమాజంలోలా యదార్థవాదులు, తార్కికులు అంటూ ఆ సమాజంలో వేర్వేరు పరస్పర వ్యతిరేకమైన వాదాలు, సిద్ధాంతాలు లేవన్నమాట. ఎవరి పరిశోధన ఫలితాలను వారు ప్రకటించారు. ఆ ప్రకటించిన ఫలితాల ఆధారంగా మళ్లీ తర్కించేవారు తర్కిస్తూ పోయారు. విశ్లేషించే వారు విశ్లేషిస్తూ పోయారు. వారు తెలుసుకున్న సత్యాలను, సామాన్యులకు చేరవేసేవారు. కథలు, గాథలలో ఈ సత్యాలను ప్రతీకాత్మకంగా పొందుపరచి ప్రజలకు చేరవేస్తూ వచ్చారు. అంటే, ఆధునిక సమాజంలో సమాచార విస్తరణ ఇంతగా అభివృద్ధి చెందినప్పటికీ అనేక ఆధునిక వైజ్ఞానిక పరిశోధన ఫలితాలు ప్రజలకు చేరటం లేదు. కానీ ఆకాలంలో ప్రచారవ్యవస్థ ఇంతగా ఎదిగినప్పటికీ ప్రతినిత్యం సామాన్యుడిని చేరేట్టు సమాజ నిర్మాణం జరిగిందన్న మాట.

- కస్తూరి మురళీకృష్ణ
సెల్ నెం. 98496 17392

గతంలో జరిగిన తప్పిదాల నుండి పాఠాలు నేర్చుకోనివారు ఎప్పటికీ బాగుపడలేరు •

జియో... ఇది ఆరంభమే!

రిలయన్స్ అంటే ఓ విశ్వాసం, ఓ భరోసా... హిందీలో జియో అంటే జీవించు అని... మొత్తం మీద రిలయన్స్ జియో అంటే నమ్ముతూ బతికేయమని...! అంతేకాదు... జియో అంటే ఇటలీలో చిన్న పిల్లలకు పెట్టే ముద్దుపేరు కూడాను. రిలయన్స్ కుటుంబంలో సరికొత్తగా అడుగుపెట్టిన 'జియో'కి గ్రాండ్ వెల్ కమ్ లభించేందుకు ఆ పేరుకూడా ఓ కారణమంటే అతిశయోక్తి కాదు. రిలయన్స్ అధినేత ముఖేష్ అంబానీ దాదాపు 15 యేళ్ల తరువాత మళ్లీ భారత టెలీకాం మార్కెట్లోకి పడిలేచిన కెరటంలా దూసుకు రావడానికి 'జియో' ఓ వేదికగా ఉపయోగపడింది. ఆధునిక ప్రపంచంలో అత్యంత ఆదరణ పొందుతున్న 4జీ డిజిటల్ టెక్నాలజీని పుణికి పుచ్చుకుని టెలికాం టారిఫ్‌లకు సరికొత్త నిర్వచనం చెబుతూ రియో తన ప్రస్థానం ప్రారంభించింది. ప్రస్తుత మార్కెట్లో లభిస్తున్న డేటా టారిఫ్‌లలో పదోవంతు మాత్రమే చెల్లించమంటూ భారీ ఆఫర్‌తో దుమ్మురేపింది. సెప్టెంబర్ 5 నుంచి డిసెంబర్ వరకు తమ 4జీ సేవలను ఉచితంగా అందుకోవచ్చని సగటు భారత యువకుడ్ని ఆకాశంలో ఎత్తి కూర్చోబెట్టింది. వచ్చే ఏడాది కల్లా పది కోట్ల మంది వినియోగదారులే తమ లక్ష్యమంటూ ముఖేష్ అంబానీ సంచలన ప్రకటన చేశారు. భారత టెలికాం వినియోగదారుల మనస్తత్వానికి అనుగుణంగా జియో టారిఫ్ ధరలు ఉండడంతో సాధారణంగానే విశేష స్పందన లభిస్తోంది.

వాస్తవానికి 2002లోనే రిలయన్స్ ఈ తరహా ఆఫర్లతో టెలికం మార్కెట్‌లో హల్‌చల్ సృష్టించినప్పటికీ... వినియోగదారులు భారీగా పెరగడంతో కస్టమర్‌కేర్ సేవల్లో విఫలమైంది. అప్పుడు కనెక్షన్‌తో పాటు ఇచ్చిన ఫోన్లు సరిగా పనిచేయక పోవడం... గ్రామీణ ప్రాంతాల్లో సిగ్నల్స్ లేకపోవడం వినియోగదారులు వెనక్కి వెళ్లిపోయారు. పట్టణాల్లోనూ అంతంత మాత్రం నాణ్యతే ఉండడంతో ఇతర టెలికం కంపెనీలతో పోల్చితే రిలయన్స్ ఇన్ఫోకామ్ అట్టడుగు స్థాయికి పడిపోయింది. ఈ నేపథ్యంలో రిలయన్స్ జియో 4జీ సేవల పేరుతో మళ్లీ ఆ తరహా సేవలు రిలయన్స్ ప్రవేశపెట్టింది. దీని పనితీరు.. భవితవ్యం ఇంతకు ముందులానే పడకేస్తుందా... లేక మళ్లీ రిలయన్స్ తన విశ్వాసాన్ని నిలబెట్టుకుంటుందా అన్న దానిపై ముఖచిత్ర కథనం మీకోసం...

2002లో రిలయన్స్ సీడీఎంఏ సేవలు ప్రారంభించిన నాటి సంగతులు అందరికీ గుర్తుండే ఉంటాయి. రిలయన్స్ ఇన్ఫోకామ్ వస్తూనే దేశీయ టెలికం మార్కెట్లో కల్లోలం సృష్టించింది. దేశానికి సాధికారత ఇచ్చేదిగా అంతకుముందు ఎన్నడూ లేని టారిఫ్‌లను ప్రకటించింది. ఫ్రీ ఇన్‌కమింగ్ కాల్స్, 15 సెకన్లకు 10 పైసలతో ఔట్ గోయింగ్ కాల్స్, కనెక్షన్‌తో పాటు 10 వేల విలువైన హ్యాండ్ సెట్ ఉచితం లాంటి ఆఫర్లు గుప్పించారు.

'ది మాట్రిక్స్' సినిమాలో ఓ సీన్ గుర్తుందా?

నియోకి (కొత్తదానికి) కారణమైన ప్రతి సమస్య... డెజా వూను (ముందే అనుభవించి) ఎదుర్కోవాల్సి ఉంటుంది.

రిలయన్స్ జియోను ప్రారంభంతో మనకూ అలాంటి భావమే కలుగుతుంది. ప్రస్తుతం 'రియో' పేరుతో మనముందు వడ్డించిన తాజా టారిఫ్‌లు అర్థం చేసుకున్న కొద్దీ... 2002లో రిలయన్స్ ఇన్ఫోకామ్ వచ్చినప్పటి జ్ఞాపకాలు కళ్లముందు కదలాడతాయి. ఒక వేళ రిలయన్స్ 4జీ సేవల నాణ్యతపై చేసిన వాగ్దానాలు విస్మరిస్తే మళ్లీ 15 ఏళ్ల వెనక్కి పతనమయ్యే ప్రమాదం ఉందని విశ్లేషకులు గుర్తుచేసుకుంటున్నారు.

రిలయన్స్ జియో ప్రారంభమైన దగ్గర్నించి ఈ రెండు వారాల్లో టెక్ ప్రపంచంపై పెద్దగా ప్రభావం పడిందేమీలేదు. ముఖేష్ అంబానీ రిలయన్స్ జియోని ప్రారంభిస్తూ... సగటు భారతీయ వినియోగదారుడు ఏదయితే ఆశిస్తున్నాడో సరిగ్గా అదే చెప్పారు. డాటా అనేది డిజిటల్ లైఫ్‌కి ఆక్సిజన్ అంటూనే... ఇతర నెట్‌వర్క్ ల

కనెక్టివిటీ.. అది 2జీ కావచ్చు, 3జీ కావచ్చు.. ఇవాళ డేటా టారిఫ్ ధరలు చాలా ఎక్కువగా ఉన్నాయని గుర్తుచేశారు. అనేక క్లిష్టతరమైన ప్లాన్స్‌తో, పారదర్శకత లోపించిన విషయాన్ని బయటపెట్టారు.

2002లో రిలయన్స్ సీడీఎంఏ సేవలు ప్రారంభించిన నాటి సంగతులు అందరికీ గుర్తుండే ఉంటాయి. రిలయన్స్ ఇన్ఫోకామ్ వస్తూనే దేశీయ టెలికం మార్కెట్లో కల్లోలం సృష్టించింది. దేశానికి సాధికారత ఇచ్చేదిగా అంతకుముందు ఎన్నడూ లేని టారిఫ్‌లను ప్రకటించింది. ఫ్రీ ఇన్‌కమింగ్ కాల్స్, 15 సెకన్లకు 10 పైసలతో ఔట్ గోయింగ్ కాల్స్, కనెక్షన్‌తో పాటు 10 వేల విలువైన హ్యాండ్‌సెట్ ఉచితం లాంటి ఆఫర్లు గుప్పించారు. అప్పట్లో గరిష్ట ధర గల హ్యాండ్‌సెట్ రూ.15వేలు మాత్రమే. అలాంటిది రిలయన్స్ ఫ్రీగా ఇస్తామని ముందుకొచ్చింది. సరిగ్గా ఇప్పుడు అదే తరహా దూకుడుతో జియో ఆఫర్లు ఊరిస్తున్నాయి. అయితే ఆకర్షిస్తున్నదల్లా టారిఫ్ ధరలేగాని టెక్నాలజీ లేదా సేవలపై మాత్రం కాదని ఇప్పటికే స్పష్టమైపోయింది- అంటే ఇది కేవలం కందకం మాత్రమే గానీ... పూర్తి రక్షణ కల్పించేది మాత్రం కాదన్న మాట. గత 14 ఏళ్లుగా ఇతర టెలికాం కంపెనీలు వాటికి సాధ్యమైనంత వరకు మంచి సేవలే అందించాయి- ధరలు విపరీతంగా తగ్గించింది ఇతర టెల్కోల నుంచి వినియోగదారులను గుప్పెట్లోకి తెచ్చుకునేందుకేనా అన్న ఊహాగానాలు అందుకే వస్తున్నాయి. ఇప్పటికే ఆ ప్రయత్నాలు జరిగిపోతున్నాయి కూడా.

ఉదాహరణకి జియో ప్లాన్లు రూ.499 నుంచి మొదలవుతున్నాయి. అయినప్పటికీ రూ. 149తో నెలకు 300 ఎంబీ డేటా అందించే టారిఫ్ ఒకటి ఉంది. 499 ప్లాన్‌తో 4జీబీ 4జీ డేటాతో పాటు అన్‌లిమిటెడ్ నైట్ కాల్స్.. రిలయన్స్ జియో పెట్టబోతున్న వైఫై హాట్‌స్పాట్ల నుంచి 8 జీబీ డేటా అందుకోవచ్చు. వాస్తవానికి ఈ హాట్‌స్పాట్‌లు కాలేజీలు, స్కూళ్లు, ఇతర ప్రాంతాల్లో ఉంటాయి కాబట్టి వాటితో మనకు ఒరిగేదేమీ ఉండదు. అందులోనూ అన్ లిమిటెడ్ కాల్స్‌ని రాత్రి 2 గంటనుంచి 5 గంటల వరకు మాత్రమే పరిమితం చేశారు. దీనికంటే ఎయిర్‌టెల్ ఆఫరే బాగుందని టాక్ వినిపిస్తోంది. రూ. 1498 చెల్లిస్తే ఏడాదిపాటు నెలకు 4జీబీ డేటా వాడుకోవచ్చు. ఆ తరువాత నెలకు రూ.51 చెల్లించి 1 జీబీ డేటా అందుకోవచ్చు. నెలకు 4జీబీ కోసం జియో రూ. 5,988 వసూలు చేస్తుండగా... ఎయిర్‌టెల్ రూ.3,895తో పనిచేస్తోంది. అంటే రఫ్‌గా నెలకు రూ.325తో లేదా 1 జీబీకి రూ.80 అన్నామాట. అయితే జియోతో మూవీలు, మ్యూజిక్ వంటి యాప్‌లు అదనంగా వర్తిస్తాయి.

డేటా విషయాన్ని పక్కన బెడితే రిలయన్స్ సిగ్నల్ విషయంలో చాలా వెనకబడిందన్నది జగమెరిగిన సత్యం. పల్లెటూళ్లలో ఎయిర్‌టెల్, వొడాఫోన్ సిగ్నల్స్ జుమ్మని వస్తుంటే రిలయన్స్ మాత్రం డిమాండ్ ఎక్కువున్న పట్టణాలకే.. అందునా అంతంతమాత్రం నాణ్యతగల సేవలకే పరిమితమైంది. 2002లోనూ ఆ తరువాత కనెక్షన్లతో పాటు ఇచ్చిన ఫోన్లకు తరచూ సిగ్నల్ పోవడం, కనెక్షన్ బలహీనంగా ఉండడం ఇతరత్రా కారణాలు రిలయన్స్‌పై నమ్మకాన్ని తగ్గించాయి.

సిగ్నల్స్‌కేదీ భరోసా?



డేటా విషయాన్ని పక్కన బెడితే రిలయన్స్ సిగ్నల్ విషయంలో చాలా వెనకబడిందన్నది జగమెరిగిన సత్యం. పల్లెటూళ్లలో ఎయిర్‌టెల్, వొడాఫోన్ సిగ్నల్స్ జుమ్మని వస్తుంటే రిలయన్స్ మాత్రం డిమాండ్ ఎక్కువున్న పట్టణాలకే.. అందునా అంతంతమాత్రం నాణ్యతగల సేవలకే పరిమితమైంది. 2002లోనూ ఆ తరువాత కనెక్షన్లతో పాటు ఇచ్చిన ఫోన్లకు తరచూ సిగ్నల్ పోవడం, కనెక్షన్ బలహీనంగా ఉండడం ఇతరత్రా కారణాలు రిలయన్స్‌పై నమ్మకాన్ని తగ్గించాయి.

కస్టమర్ కేర్... సరికొత్త సవాలు

సిగ్నల్స్, పనితీరు విషయం పక్కనబెడితే.. ఇప్పుడు రిలయన్స్ జియోపై అందర్నీ వేధిస్తున్న ప్రశ్న సరైన కస్టమర్ కేర్ వ్యవస్థ లేకపోవడం. గతంలో ఏదయినా 1 ఏడాది సబ్‌స్క్రిప్షన్‌పై సమస్య వస్తే పరిష్కరించుకోవడం పెద్ద తలనొప్పిగా మారింది.

లెక్కకు మిక్కిలి కస్టమర్లు ఉండడం వల్ల కస్టమర్ కేర్లు కూడా చేష్టలుడిగి ఏమీ చేయలేకపోయాయి. కాబట్టి కనీసం 90 శాతం కస్టమర్ కేర్ సర్వీస్ ఎగ్జిక్యూటివ్‌లు ఉండడం పరిపాటి. దురదృష్టవశాత్తూ ఈ 14 ఏళ్లలో జరిగిన ఇదే తంతు రిలయన్స్ జియో వచ్చేనాటికి కూడా కొనసాగుతోంది. కాబట్టి టారిఫ్ రేట్లు, ఫోన్లతో పాటు కస్టమర్ల సమస్యలు తీర్చే విధంగానూ సమర్థమైన వ్యవస్థను జియో అందుకోవాల్సి ఉంది.

జియో టారిఫ్‌తో ఇతర టెల్కోల పోటీ

ప్రస్తుతం జియో ప్రకటించిన టారిఫ్‌లు మాత్రం టెలికం మార్కెట్‌లో కలవరం పుట్టించాయి. ఇతర విషయాలు పక్కన బెడితే జియో కారణంగా ఇతర టెల్కోలు ధరలు విపరీతంగా తగ్గించాల్సిన పరిస్థితి ఏర్పడింది. దీంతో వినియోగదారులకు మేలే జరుగుతుందన్నది మరికొందరి మాట. ఉన్న అనుమానం మాత్రం ఒక్కటే... రిలయన్స్ ఇన్ఫోకామ్ కంటే జియో ఎంతమేరకు బెటరన్నది తేలాల్సి ఉంది. అందుక మరికొంతకాలం వేచి చూడాలి.

ఊపందుకున్న 4జీ ఫోన్ల అమ్మకాలు

మార్కెట్లోకి జియో రాకతో కేవల కాల్స్ టారిఫ్‌లు తగ్గటం మాత్రమే కాదు... మొబైల్ వినియోగదారులు సదరు 4టెక్నాలజీ పనిచేసే ఫోన్లవైపు మోజు చూపిస్తున్నారు. దీంతో డ్యూయల్ సిమ్, 4జీ ఫోన్ల అమ్మకాలు విపరీతంగా పెరగనున్నాయి. జియో ఫోన్లతో పాటు ఇతర ఆపరేటర్లు కూడా గణనీయంగా ధరలు తగ్గిస్తున్నారు. ఇప్పటికే తగ్గించేశారుకూడా. రూ.2,999లకే 4జీ టెక్నాలజీతో పనిచేసే ఫోన్లు రిలయన్స్ తీసుకువచ్చిన సంగతి తెలిసిందే.

బ్రాడ్‌బ్యాండ్‌పైనా రిలయన్స్ చూపు

ప్రస్తుతం మొబైల్ డేటా టారిఫ్‌లను నేలకు దించిన జియో... ముందు ముందు బ్రాడ్‌బ్యాండ్ సేవలపైనా దృష్టిపెట్టనున్నట్టు తెలుస్తోంది. ఇప్పటికే ముంబై సహా పలు చోట్ల 1జీబీపీఎస్ వేగంతో బ్రాడ్‌బ్యాండ్ టెస్టింగ్ సేవలు నడుస్తున్నాయనీ... వచ్చే యేడాది వార్షికోత్సవం నాటికి రిలయన్స్ అధినేత ముఖేష్ బ్రాడ్ బ్యాండ్ సర్వీసులపై ప్రకటన చేయనున్నట్టు చెబు తున్నారు. ఇదే జరిగితే.. బ్రాడ్‌బ్యాండ్ ధరలు కూడా నేలకు దిగడంతో పాటు ఎఫ్‌యూపీ విధానంలోనూ భారీ మార్పులు చోటుచేసుకోవడం ఖాయం.

రిలయన్స్ జియోపై అందరూ వేధిస్తున్న ప్రశ్న సరైన కస్టమర్ కేర్ వ్యవస్థ లేకపోవడం. గతంలో ఏదయినా 1 ఏడాది సబ్‌స్క్రిప్షన్‌పై సమస్య వస్తే పరిష్కరించుకోవడం పెద్ద తలనొప్పిగా మారింది. లెక్కకు మిక్కిలి కస్టమర్లు ఉండడం వల్ల కస్టమర్ కేర్లు కూడా చేష్టలుడిగి ఏమీ చేయలేకపోయాయి. కాబట్టి కనీసం 90 శాతం కస్టమర్ కేర్ సర్వీస్ ఎగ్జిక్యూటివ్‌లు ఉండడం పరిపాటి. దురదృష్టవశాత్తూ ఈ 14 ఏళ్లలో జరిగిన ఇదే తంతు రిలయన్స్ జియో వచ్చేనాటికి కూడా కొనసాగుతోంది.

ముందున్నది అసలు సమస్య

జియో మరింత సమర్థంగా ముందుకెళ్లాలంటే రిలయన్స్ పెనుసవాళ్లనే ఎదుర్కోవాల్సి ఉంటుంది. అన్నీ ఫ్రీ అంటూ కంపెనీ విపరీతంగా డబ్బు ఖర్చు చేస్తోంది. ఇంటర్‌కనెక్షన్ చార్జీల భారం ప్రస్తుతానికి వినియోగదారులపై వేయడంలేదు. వీటితో పాటు వీడియోలు, మ్యూజిక్ స్ట్రీమింగ్, లైవ్ టీవీ అన్నీ ఉచితంగా అందిస్తోంది. దీని కారణంగా వినియోగదారుల సంఖ్య భారీగా పెరుగుతుంది. వీటితో కనెక్టివిటీ సమస్యలు, కస్టమర్‌కేర్ సమస్యలు కూడా పెరగనున్నాయి. కాబట్టి ఈ రెండు సమస్యలను జియో ఎలా ఎదుర్కొని నిలబడుతుందన్నది చూడాల్సి ఉంది. దీనిమీదనే జియో భవితవ్యం ఆధారపడి ఉంటుంది. ప్రారంభం కేవలం ధర తగ్గింపుతోనే... 2002లోనే ఇది జరిగినా దానితో పెద్దగా రిలయన్స్‌కు ఒరిగిందేం లేదు. అయితే.. 2017 లో జియోతోనైనా రిలయన్స్‌కు మంచి జరుగుతుందని ఆశిద్దాం.

- కె.కె.

సాహితీ భీముడు!

కళాప్రపూర్ణ, మహాకవి, పద్మభూషణ్ డాక్టర్ బోయి భీమన్నను సమకాలీనులు బాబోయ్ భీమన్న అని చమత్కరించినా, అది ముమ్మాటికీ వాస్తవమని ఆయన తన కవిత్వం ద్వారా నిరూపించారు.అందుకు ఈ చిన్న కవితే నిలువెత్తు నిదర్శనం.

లంచం పుచ్చుకున్న
లక్ష రూపాయిల కంటే,
ఒక తుపాకీ బలమైంది!
తుపాకులు పుచ్చుకున్న
లక్ష మంది సైన్యం కంటే
ఒక్క ఆటంబాంబు బలమైంది!
లక్ష ఆటం బాంబుల కంటే,
కార్మికుని ఒక్క చెమట బొట్టు
బలమైంది!
లక్ష మంది మార్క్సుల సిద్ధాంతాల
కంటే
ఒక్క మహాత్ముడి రాజనీతి బలమైంది!
లక్షమంది మహాత్ముల రాజనీతి కంటే,
ఒక్క అంబేద్కర్
మానవ సమతా ధర్మం బలమైంది!

సెప్టెంబరు12 జయంతి సందర్భంగా...

కత్తికన్నా కలం గొప్పదని నిరూపించడం వల్లే బోయి భీమన్న మహాకవి అయ్యారు. కలాలతోనే విప్లవాలు పుట్టుకొచ్చాయన్నది చరిత్ర రుజువు చేసిన సత్యం అంటారాయన. సాంఘిక, రాజకీయ రంగాల్లో నాడు వచ్చిన మార్పులన్నీ మహాకవులు, రచయితల కలాల పుణ్యమేనని ఆయన కూడా నిరూపించారు. ఆయన రచనల్లో పాలేరు, ధర్మం కోసం పోరాటం మొదలైనవి సమాజంలో సమూలమైన మార్పులకు దోహదం చేశాయి. సాహితీ విమర్శకులు ఆయనను రసాద్వైతి, మోడ్రన్ రుషి, ఎ రెబెల్‌గా అభివర్ణించారు. ఆయన ఏ ఇజాన్నీ తలకెత్తుకోలేదు. సైద్ధాంతిక సంకెళ్ళకు బానిస కాలేదు. సమాజంలో అట్టడుగు వర్గాలుగా నిరాదరణకు గురి అవుతున్న వర్గాల పుట్టుపూర్వోత్తరాల గురించి పరిశోధనలు చేశారు. ఆయన పరిశోధనలు,అధ్యయనాలూ వృధా కాలేదు. పౌరాణికంగా అందరికీ తెలుసున్న విషయాలే అయినా నేటి సమాజానికి తెలియజేసిన మహనీయుడు ఆయన. షెడ్యూల్ కులాల వారిని దళితులంటే ఆయన ఒప్పుకునేవారు కారు. పౌరాణికంగా ఎంతో పేరొందిన మహాకవులు వాల్మీకి, వేదవ్యాసుడు, చివరికి అరుంధతి మొదలైన వారంతా హరిజనులైనా,గిరిజనులైనా అయి ఉండవచ్చని ఆయన అనేవారు. పురాణాల ప్రకారం మొదటి కవి మాతంగుడు (ఆయన కూడా హరిజనుడే). సరస్వతీదేవి ఆయన వద్ద వీణ నేర్చుకోవడానికి ఆయన కుమార్తెగా పుట్టిందని పేర్కొంటూ కాళిదాసు నోటంట వెలువడిన మాతంగ కన్యా మనసాస్మరామీ అనే శ్లోకాన్ని భీమన్న ఉదహరించారు. హరిజనులు ఎటువంటి ఆత్మన్యూనతాభావానికీ లోనుకారాదనీ, తాము గొప్ప సంప్రదాయానికీ, సంస్కృతికీ వారసులమని గర్వించాలని ఆయన తరచూ అనేవారు. వేద కాలం నాటి కులాలు లేని సాంఘిక వ్యవస్థను పునరుద్ధరించడమే లక్ష్యంగా ఆయన కవితా వ్యాసంగం సాగించారు. సోషలిజాన్ని ఆయన శివ సోషలిజం అనేవారు. ఆయన మాటలు అక్షరసత్యం. శివుని మించిన సమతావాది ఎవరున్నారు? అందుకే, ఆయనపై ఒక పాత సినిమా పాటలో ఆచార్య ఆత్రేయ శివుణ్ణి ఆది భిక్షువుగానూ, ఇల్లూ, వాకిలి లేని వానిగానూ అభివర్ణించారు.

బోయి భీమన్న తూర్పుగోదావరి జిల్లా మామిడికుదురులో 1911లో సెప్టెంబర్ 19వ తేదీన ఒక హరిజన కుటుంబంలో పుట్టారు. ఆయనకు బాల్యం నుంచి సాహితీ వ్యాసంగమంటే మక్కువ. పదకొండవ ఏటనే కలాన్ని చేపట్టారు. సాహిత్యంలో అన్ని ప్రక్రియలనూ ఆయన స్పృశించారు. ముద్రితాలూ, అముద్రితాలూ అన్నీ కలిపి ఆయన రచనలు వందపైగా ఉన్నాయి. కవిత్వం, గేయాలు, నాటకాలు, రూపకాలు, విమర్శ, వ్యంగ్య సాహిత్యం,ఫ్రీవెర్స్,ట్రీటైస్ మొదలైన అన్ని ప్రక్రియల్లోనూ ఆయన తనకు తానే సాటి అనిపించుకున్నారు. ఆయన ఓ సందర్భంలో ఇలా అన్నారు. హిందూమతం నాలుగువర్ణాలున్నాయని చెబుతోంది. కమ్యూనిజం రెండు వర్గాలున్నాయని చెబుతోంది. నేను మాత్రం మూడే వర్గాలున్నాయని అంటాను అవి.... పులి- నక్క- గొర్రె- ఇజం. ఆధునిక మానవుని స్వభావాన్ని దృష్టిలో ఉంచుకుని ఆయన అలా విభజించారు. పులులు,మేకవన్నె పులులు,గొర్రెలతో నేటి సమాజం నిండి ఉందన్నది ఆయన సిద్ధాంతం. మానవతా విలువలు,సిద్ధాంతాల ప్రాతిపదికగానే ఆయన రచనలు, సాహిత్యం, కవిత్వం అన్నీ సాగాయి. పరమాత్ముణ్ణి ఒక చట్రంలో ఇరికించలేమని అనేవారాయన. అలాగే,ఒక పేరుతో సరిపెట్టలేమని కూడా అనేవారు. పరమాత్మ అంటే విశ్వజనీన శక్తి అనేది ఆయన అభిప్రాయం. కేంద్ర సాహిత్య అకాడమీ ప్రచురించిన గ్రంథాల్లో ఆయన పద్యాలనూ, కవితలనూ చేర్చారు. ఆయన కవితలు అనేకం ఆకాశవాణి,దూరదర్శన్‌లలో ప్రసారమయ్యాయి.ఏడు దశాబ్దాల క్రితం ఆయన రాసిన పాలేరు నాటకం సాంఘిక విప్లవాన్ని తెచ్చింది. ఆయన రచనలతో స్ఫూర్తి పొంది హరిజన విద్యార్థులు ఎంతోమంది వివిధ రంగాల్లో మంచిపేరు తెచ్చుకున్నారు. రాణించారు. ఆ తర్వాతి తరాల వారు కూడా రాణిస్తున్నారు.అంబేద్కర్‌పై ఆయన ఎన్నో రచనలు చేశారు. అంబేద్కర్ సుప్రభాతం, గుడిసెలు కాలిపోతున్నాయి, పంచమ స్వరం,శంఖారావం, పార్లమెంటును వెలుగుల సభగా అభివర్ణించి కవిత రాశారు. ఆయన గొప్ప కవి,రచయిత మాత్రమే కాకుండా, స్వాతంత్ర్య యోధుడు. ఆంధ్రప్రదేశ్‌లో గొప్ప స్వాతంత్ర్యయోధులందరితో కలిసి పనిచేశారు. అంబేద్కర్ కాకినాడ సందర్శించినప్పుడు ఆయన రాసిన కవితను చదవమన్నారు. అది విని అంబేద్కర్ ఎంతో ఆనందించారు. ఆంగ్లంలో రాసిన ఆ కవితను అప్పట్లో కోల్‌కతా నుంచి వెలువడిన నేషనల్ హెరాల్డ్ పత్రికలో ప్రచురితమైంది. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం శ్రీపొట్టి శ్రీరాములు తెలుగు విశ్వ విద్యాలయంలో బోయి భీమన్న సాహిత్య పీఠాన్ని ఏర్పాటు చేసింది. ఆయన రచనలను ఐదేళ్ళక్రితం ఆయన శతజయంతి సందర్భంగా పునర్ముద్రించింది.

ఆయన ఎన్నో అవార్డులు పొందారనడం కన్నా,అవార్డులకే వన్నె తెచ్చారనడం సబబు. ఆయనను1953లో గండపేరుండాన్నిఅలంకరించి దామోదరం సంజీవయ్య సన్మానించారు. 1988లో విజయవాడలో ఆయనకు కనకాభిషేకం, ఆ మరుసటి సంవత్సరం హైదరాబాద్‌లో పుష్పాభిషేకం జరిగాయి. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నుంచి ఆయన తెలుగు ఆత్మగౌరవ పురస్కారాన్ని పొందారు. ఆయన 1973లో పద్మశ్రీ, 2001లో పద్మభూషణ్ అవార్డులను పొందారు. ఇంకా సనాతన ధర్మ ట్రస్టు, లోక్‌నాయక్ ఫౌండేషన్ అవార్డు వంటివి కూడా పొందారు.

1950-55 మధ్య కాలంలో ఆయన మద్రాసు నుంచి వెలువడిన ఆంధ్రప్రభలో సబ్ ఎడిటర్‌గా పనిచేశారు. అన్నింటినీ మించి ఆంధ్రప్రభతో ఆయనకు గల అనుబంధం మరువరానిది.

- చల్లా అనంత పద్మనాభ స్వామి

● మనకు నచ్చినా, నచ్చకపోయినా మనం బ్రతికి ఉన్నంతకాలం బాధ మన జీవితంలో ఒక భాగం

వృత్తిపర ప్రవర్తన

డా|| విడియాల చక్రవర్తి
కౌన్సెలింగ్ సైకాలజిస్ట్
సెల్.నెం. 9440139025

ప్రపంచంలో అన్నింటికంటే అత్యంత కష్టమైన విషయం ఎదుటి మనిషిని అర్థం చేసుకోవటం దాని కనుగుణంగా మనం ప్రవర్తించగలగటం!

***

ఏ కాలంలోనయినా మనం అనుసరించేపద్ధతులు, పాటించేమర్యాదలు మన వ్యక్తిత్వాన్ని తెలియజేస్తాయి. అయితే పద్ధతులు, మర్యాదల విషయంలో అంత శ్రద్ధ చూపరు. పట్టించుకోరు. ఇంటా, బయటా... ఎక్కడైనా మర్యాద, మన్ననకు విలువ ఉంటుంది. ప్రత్యేకించి పనిచేసే చోట మర్యాదలు పాటించడం వల్ల అధికారులే కాదు, దిగువ స్థాయిలో పనిచేసే వాళ్ల దృష్టిలోనూ ఉన్నతంగా కనిపిస్తాం. అలా పాటించవలసిన కొన్ని పద్ధతులు, మర్యాదలను తెలుసుకుందాం.

మనం పనిచేసే చోట లేదా ఆఫీసులో మర్యాదలు పాటిస్తే అవి మన ప్రవర్తనకు, నడతకు, వ్యక్తిత్వానికి, సామాజిక ప్రవర్తనకు చిహ్నాలుగా నిలుస్తాయి. కొన్ని కంపెనీలు కొన్ని పద్ధతుల్ని పాటించాలని కోరతాయి. అయితే చాలామంది ఉద్యోగులు వాటిని పాటించరు. దీనివల్ల అసహ్యకరమైన, ఇబ్బంది కరమైన సందర్భాలు ఎదురవుతాయి. అప్పుడు చింతించినా ఏం ప్రయోజనం ఉండదు.

సమయపాలన: పనిచేసే చోటుకి లేదా ఆఫీసులకు, సమావేశాలకు, నిర్ణీత సమయానికి వెళ్లాలి. దీనివల్ల పనిచేసే చోట మంచి అభిప్రాయం ఏర్పడుతుంది. పని పట్లశ్రద్ధకు ఇదొక చిహ్నం. పనిపట్ల మీకు అంకిత భావం ఉందని బాస్‌లు భావిస్తే, దాని ప్రభావం ఎంతో ఎక్కువగా ఉంటుంది. సాధారణంగా ఎవరినీ మనకోసం వేచి ఉండే పరిస్థితిని కల్పించకూడదు. వ్యాపార లావాదేవీలు లేదా మరే రకమైన ఒప్పందాలు చేసుకోవాలన్నా లక్ష్యంకూడా లేచి ఉండేలా చేయడం వల్ల చెడిపోతుంది. ఖచ్చితమైన సమయాన్ని పాటించడం ద్వారా పని పూర్తిచేసుకోవాలని భావించే వారికి చాలా ఇబ్బందిగా ఉంటుంది. కొన్నిసార్లు తలపెట్టిన ఒప్పందాలు లేదా చర్చల సమావేశాలు కూడా రద్దు కావచ్చు.

ఆఫీసులో గాసిప్ పనికిరాదు: ఆఫీసులో పనిచేసే సహచర ఉద్యోగులతో కలిసిపోయి, కలివిడిగా ఉంటూ పనిచేయడం మంచిదే. అయితే అనవసర విషయాలను చర్చించుకుంటూ, సహోద్యోగుల లోపాలు, అందరి మధ్య సఖ్యత లేదని, తదితర సమస్యలను ప్రస్తావిస్తూ కాలం గడపడం మంచిది కాదు. ఒకవేళ ఎవరైనా మన వద్ద వచ్చి ఆఫీసులో అలాంటి విషయాలను మాట్లాడటానికి ప్రయత్నిస్తే, సున్నితంగా తిరస్కరించాలి. లేదా అలాంటి విషయాలు చర్చించడం ఇష్టం లేదని వేరుగా చెప్పాలి. ఆఫీసు రాజకీయాలు మాట్లాడటం ఆసక్తిగానే అనిపిస్తుంది. గాసిప్‌కు దూరంగా ఉంటే ప్రశాంత వాతావరణం ఆఫీసు కార్యక్రమాలు సజావుగా సాగుతాయి.

బిగ్గరగా మాట్లాడవద్దు: పనిచేసే చోట ఫోన్‌లో మాట్లాడినా, ఆఫీసు విషయాలను సహచరులతో చర్చించినా, బిగ్గరగా మాట్లాడటం మంచిది కాదు. కొంతమంది ఫోన్‌లోనే అదలా చేయాలి, ఇదిలా చేయాలి అంటూ బిగ్గరగా ఆదేశాలిస్తుంటారు. చుట్టుపక్కల ఉన్నవారంతా అలా ఆశ్చర్యంగా చూస్తూ ఉంటారు. ఇలా బిగ్గరగా మాట్లాడుతూ ఉంటే, అలా చేసేవారు ఆధిపత్యం చేయాలని లేదా దూకుడుగా ఉన్నారని తెలియ జేస్తుంది.

పనికి తగిన డ్రెస్ వేసుకోవాలి: కార్పొరేట్ కంపెనీలో పనిచేసే ఉద్యోగులు చక్కని డ్రెస్ ధరించడం సరైంది. ఆధునికతకు చిహ్నంగా భావించే డ్రెస్ వేసుకోవచ్చు. అయితే అన్నిచోట్ల ఇది సరైంది కాదు. పనిని బట్టి డ్రెస్ ఉండాలి. ఎలాంటి డ్రెస్ స్టైల్స్ నడుస్తున్నప్పటికీ, దానితో నిమిత్తం లేకుండా, అనవసర ఆందోళనలు లేకుండా ఆఫీసులో లేదా పని ప్రదేశంలో అందుకు తగిన డ్రెస్ వేసుకోవడం ఉత్తమం. ఒకవేళ సంస్థకు డ్రెస్‌కోడ్ ఉన్నట్లయితే ఎదురు ప్రశ్న వేయకుండా దాన్ని పాటించాలి. తగిన కారణం లేదా లక్ష్యంతోనే ఆఫీసుల్లో డ్రెస్ కోడ్ ప్రవేశపెడతారు.

వ్యక్తిగత విమర్శలు సరికాదు: పనిచేసే చోట స్వల్ప వాదోపవాదాలు, అనంగీకారాలు మామూలు విషయాలే. అయితే మాటల్లో సభ్యతను విడిచిపెట్టరాదు. దుర్భాషలు పనికి రాదు. సరదాకు కూడా కఠినమైన, అసభ్యకరమైన పదజాలం ఉపయోగించరాదు. వాళ్లు అలా చేస్తున్నారని, ఇలా మాట్లాడతారని, మాటతీరు నచ్చడం లేదని, ప్రవర్తన సరిగ్గా లేదని వ్యాఖ్యానించడం సభ్యత కాదు. సహచరుల వ్యక్తిగత సమస్యల్ని తెలుసుకునేందుకు ప్రయత్నించరాదు. ఒకవేళ చెపితే విని, కోరితే సలహా చెప్పవచ్చు. ఒకవేళ విశ్వసించి సొంత విషయాలు చెప్పినా సరైన పరిష్కారం చెప్పగలిగితే తప్ప ఆ విషయాలను లోతుగా పరిశీలించవలసిన పనిలేదు.

సహచరుల పనుల్లో జోక్యం వద్దు

ఇతరులు ఏం చేస్తున్నారో తెలుసుకుందామని ఆసక్తి కలిగి ఉండడం సహజమే. అయితే అలాంటి అలవాటు మానివేయడం ఉత్తమం. సహోద్యోగుల కంప్యూటర్ పనిమీద పని చేసేటప్పుడు తొంగి చూడడం లాంటి అలవాటును తక్షణం మానివేయాలి. కంప్యూటర్ మీద ఏం చేస్తున్నదీ స్పష్టంగా కనిపిస్తున్న ప్పటికీ, ఛాటింగ్, ఇ-మెయిల్స్ లాంటి వాటిని చదవడాన్ని ఎవరూ హర్షించరు. ఇతరులకు సంబంధించిన చిన్న చిన్న వస్తువులను వాడుకోవచ్చు. అయితే వారి అనుమతి పొందిన తర్వాతనే వాడుకోవాలి. అంతేకాదు. అలా తీసుకుని వాడుకున్న వస్తువులను తిరిగి జాగ్రత్తగా అప్పగించాలి.

అప్పులు మంచిది కాదు

సహోద్యోగుల నుంచి తరుచుగా డబ్బులను అప్పు తీసుకోవడం వీలైనంతగా మానివేయాలి. ఒకవేళ అప్పు చేసినా పెట్టుకున్న గడువు మించకుండా తిరిగి చెల్లించాలి. అంతేగాని అడిగేంత వరకు చెల్లించకుండా ఉండరాదు. సహోద్యోగులంతా కలిసి భోజనం చేసినప్పుడు మీ వాటా మొత్తాన్నిమీరు ఖచ్చితంగా చెల్లించాలి.

ఆఫీసులో నడతకు సంబంధించిన మర్యాదలు విధిగా పాటించాలి. పాటించడం కష్టమని చెప్పి నిర్లక్ష్యం చేయరాదు. సభ్యత పాటించడం అనేది వ్యక్తిగతంగా, వృత్తిపర గౌరవం తెచ్చిపెడుతుంది. ●

సంబంధాలు ఎప్పుడూ ఒకరి నిర్లక్ష్యం, ప్రవర్తన, అహంకారపూరిత వైఖరి వల్ల మాత్రమే మారిపోతాయి ●

రాంబాబు ట్రాన్స్‌ఫర్

రాంబాబుకు హైదరాబాద్ నుండి అమరావతికి బదిలీ అయింది. "మీరు ముందుగా వెళ్ళి మంచి ఇల్లు చూసి అడ్వాన్స్ ఇచ్చి రండి. ఆ తర్వాత అందరం షిఫ్ట్ అవుదాం" అని వైఫ్ సుజాత చెప్పింది. "అలాగే డాళింగ్.. ఇన్ని రోజుల తర్వాత ఊరు మారడం కష్టమనిపిస్తోంది" రాంబాబు బాధపడ్డాడు.

"అలాగంటే ఎలాగండీ... ఉద్యోగస్తులకు ఒకే ఊరు కుదరదు కదా... నాకైతే నీటి కష్టాలు తీరుతాయి. అమరావతిలో పక్కనే కృష్ణా రివర్ ఉంది కాబట్టి ట్వంటీ ఫోర్ అవర్స్ వాటర్ ఉంటుంది" అంటూ ఆనందాన్ని వ్యక్తం చేసింది.

వైఫ్ ఇష్టపడుతుంది కాబట్టి రాంబాబు సైతం సంతోషించాడు. "అలాగే డాళింగ్... మరో టూ డేస్‌లో అంటే ఎల్లుండి బయలు దేరుతాను" అని ప్రకటించి ఆఫీసుకు చేరుకున్నాడు. ఆఫీసులో అందరూ రాంబాబు వంక సానుభూతిగా చూశారు.

"సారీ రాంబాబు... నువ్వు మమ్మల్ని వదిలి వెళుతున్నందుకు తెగబాధపడుతున్నాం. కొత్త ప్లేస్‌లో ఎలా అడ్జస్ట్ అవుతావు?" అని పలకరించారు.

వారు చెబుతున్నదానికి ముఖంలో ఎక్స్‌ప్రెషన్స్‌కి సంబంధం లేకపోవడంతో రాంబాబు కు అనుమానం వచ్చింది. "మీరు నిజంగా బాధపడుతున్నారా?" డౌట్‌తో అడిగాడు.

"అవును రాంబాబు... నిజంగా నిజం మేము నువ్వులేని లోటును ఊహించలేకపోతున్నాం" అంటూ టూ డ్రాప్ కన్నీళ్ళు వదిలాడు కొలీగ్ మూర్తి.

దాంతో రాంబాబు కరిగిపోయాడు. కర్చీఫ్‌తో మూర్తి కళ్ళు తుడుస్తూ... "బాధపడకండీ.. మరో టూ ఇయర్స్ తర్వాత తిరిగి వస్తానేమో" అన్నాడు.

"మళ్ళీ వస్తావా? ఎలా..? ఎప్పుడు?... ఎందుకూ..?" వరుస క్వశ్చన్స్ వేశాడు గోపీ.

ఎందుకంటే రాంబాబు సీట్ ఖాళీ అయితే తమ ఆదాయం పెరుగుతుందని. అందుకే మనసులో ఆనందంగా ఉన్నా, బయటకి కనిపించకుండా జాగ్రత్తపడ్డారు.

"ఏమో... వస్తానేమో చెప్పలేను."

"సరే నువ్వు వెళుతున్నందుకు క్యాంటిన్‌లో సాయంత్రం పార్టీ ఇస్తాం" అని కొలీగ్స్ కోరస్‌గా ప్రకటించారు.

రెండు రోజుల తర్వాత....

రాంబాబు అమరావతి బయలుదేరాడు. "ఏవండీ జాగ్రత్తగా ఇల్లు వెతకండీ. మంచి గాలి వెలుతురు ఉండాలి. ట్వంటీ ఫోర్ అవర్స్ నీళ్ళు రావాలి. ఇరుగు పొరుగు బావుండాలి. మన బుజ్జిగాడి స్కూల్ దగ్గరే ఉండేలా చూడండి. కూరగాయల మార్కెట్ సైతం నడిచి వెళ్ళేంత దూరంలో ఉండాలి. సూపర్ మార్కెట్ కూడా ఉంటే బెటర్. ఆ... బస్టాప్ సైతం దగ్గరే ఉండాలి" అని చాంతాడంతా షరతులు విధించింది.

"ఇవన్నీ సాధ్యమా డాళింగ్... పైగా అమరావతి కొత్తగా కడుతున్న

● ఎంత గొప్పగా జీవించావో నీ చేతలు చెప్పాలి. ఎంత గొప్పగా మరణించావో పరులు చెప్పాలి

సిటీ...''

''మరేం పర్లేదు మీకు ఆఫీసు దూరమైనా సరే నేను చెప్పినవన్నీ ఉన్నచోటే ఇల్లు చూడండి'' అని అల్టిమేటమ్ జారీ చేసింది.

వైఫ్‌తో మరింత డిస్కషన్ పెడితే సమస్య మరింత పెరుగుతుందని అనుభవ పూర్వకంగా తెలిసిన రాంబాబు సైలెంట్ అయ్యాడు. ''అలాగే డాళింగ్..'' అంటూ ప్రయాణమయ్యాడు.

విజయవాడలో బస్‌దిగి అక్కడి నుండి నేరుగా తన ఆఫీసుకు చేరుకున్నాడు. స్టాఫ్ పలచగా ఉన్నారు. టైమ్ టెన్ ఓ క్లాక్ అవుతోంది ''ఇంకా స్టాఫ్ రాలేదా?'' అని మన సులో అనుకుంటూ పైకి అనేశాడు. ఆ మాట వినడంతో ఆఫీసులో ఉన్న ముగ్గురు స్టాఫ్ ఉలిక్కిపడ్డారు. ఫేస్‌లు టర్నింగ్ ఇచ్చుకుంటూ చూశారు. కొత్త శాల్తీ కనిపించడంతో అనుమానించారు. ''కొంపదీసి మీరు విజిలెన్స్ ఆఫీసరా...?'' అని అడిగారు.

''నో... నో... నాపేరు రాంబాబు హైదరాబాద్ నుండి ట్రాన్స్‌ఫర్‌పై వచ్చాను.''

అంతే ముగ్గురు కొలీగ్స్ త్రీ మినిట్స్ నాన్‌స్టాప్‌గా నవ్వేశారు. ''కొత్తగా వచ్చారా... వెల్‌కమ్.. డైరెక్ట్‌గా వచ్చా రనుకుంటా అందుకే టెన్ ఓ క్లాక్ ఆఫీసుకు చేరుకున్నారు. ఇల్లు చూసుకున్నాక అప్పుడు కూడా ఇలాగే వస్తే అభినందిస్తాం'' అని మళ్లీ ముగ్గురు నవ్వేశారు.

''ప్రతిసారి మీరలా నవ్వనవసరం లేదు బ్రదర్స్. నాది చాలా పంక్చువాలిటీ... సరే మేనేజర్ ఎప్పుడొస్తారు? ''

మళ్లీ కోరస్‌గా నవ్వబోయి ఆపుకుంటూ ఆయనకు ''ఆటో దొరికి, బస్సు కూడా దొరికితే... త్రీ కిలోమీటర్స్ ఆయాసపడకుండా నడిస్తే మరో టూ అవర్స్‌లో వచ్చేస్తాడు. లేదంటే ఈవినింగ్ వరకు రాడు.''

కొలీగ్స్ వ్యవహారం చిత్రంగా ఉండడంతో రాంబాబుకు ఆశ్చర్యం అనిపించింది. ''సరే కానీ ఆఫీసుకు దగ్గర్లో మంచి ఇల్లు అద్దెకి దొరుకుతుందా?'' అన్నాడు.

''డెఫినెట్‌గా దొరుకుతుంది. కానీ అద్దె జస్ట్ ట్వంటీ థౌజండ్ అంటే మీ సాలరీలో ఫిఫ్టీ పర్సెంట్ భరిస్తే చాలు...''

''రెంట్ ట్వంటీ థౌజండా...!!'' తూలి పడబోతు నిలదొక్కుకున్నాడు.

''మరి ఆఫీసుకు దగ్గర కావాలన్నారు కదా.. అందుకే.. లేదంటే ఫార్టీ, ఫిఫ్టీ కిలో మీటర్ల దూరంలో అయితే చీప్‌గా అంటే టెన్ థౌజండ్‌కే దొరుకుతుంది.''

''ఫిఫ్టీ కిలోమీటర్లా..!!'' ఆశ్చర్యం వ్యక్తం చేశాడు.

''అవును బ్రదర్. అక్కడ నుండి రావాలంటే టూ ఆటోస్ మారాలి, తర్వాత బస్ ఎక్కాలి. ఆఫీసుకు టూ కిలోమీటర్ల దూరంలో దిగి నడిచిరావాలి. దాంతో రోజూ మధ్యాహ్నం వరకు కానీ చేరుకోలేవు.''

''అలా అయితే మీరెలా టెన్ ఓ క్లాక్ వచ్చారు?'' లా పాయింట్ లేవదీశాడు రాంబాబు.

దానికి మళ్లీ నవ్వబోయి ఆపుకుంటూ ''బ్రదర్.. ఇలాంటి రిస్క్ లేకుండా ఉండేం దుకే మేము ముగ్గురం మన ఆఫీసు టెర్రస్‌లోనే సెటిలయ్యాం. నో ఇల్లు, నో రెంట్, నో భార్యా పిల్లలు.. ముగ్గురం కలిసి వంట చేసుకుంటాం.''

భవిష్యత్తు కళ్ళ ముందు స్పష్టంగా కనిపించడంతో రాంబాబు టూ మినిట్స్ తన బుర్రతో మరో త్రీ మినిట్స్ వైఫ్ బుర్రతో ఆలోచించాడు. ''అలాగయితే రేపటి నుండి ఆఫీసు టెర్రస్ పై పడుకునేది ముగ్గురు కాదు నలుగురు'' అన్నాడు.

''నలుగురా...?''

''అవును బ్రదర్స్. ఈ ఇంటి అద్దెలు భరించడం నా వల్ల కాదు. నేను కూడా మీతో పాటే ఉంటాను''అని రిక్వెస్ట్ చేశాడు. దాంతో ముగ్గురు కొలీగ్స్ ఖుషీ అయ్యారు. ''చాలా థ్యాంక్స్ రాంబాబుగారూ పేకాటకి మరో హ్యాండ్ తక్కువై బాధపడుతున్నాం.''

ఇంతలో రాంబాబుకు వైఫ్ ఫోన్ చేసింది. ''ఏమండీ గాలీ, వెలుతురు, బుజ్జిగాడి స్కూల్‌కి దగ్గరగా, ట్వంటీ ఫోర్ అవర్స్ వాటర్ ఉండే ఇల్లు దొరికిందా?'' అని ఆతృతగా అడిగింది.

''దొరికింది డాళింగ్.. అయితే అది నా ఒక్కడికే మరో ఫైవ్ ఇయర్స్ వరకు మీర క్కడే నేనిక్కడే... వీక్లీ వన్స్ మాత్రమే మనం కలుసుకునేది... బై... బై..'' అని ఫోన్ కట్ చేశాడు.

- కె. రామనారాయణరాజు

రాంగ్‌నంబర్

ఒక టీనేజ్ గర్ల్ ఫోన్లో అరగంట మాట్లాడి పెట్టేస్తుంది.

అది చూసి వాళ్ళ నాన్న....

''గ్రేట్! చాలా తొందరగా పెట్టేశావ్? నువ్వు సాధారణంగా రెండు గంటలు తక్కువ మాట్లా డవు కదా!''

''హా! అది రాంగ్ నెంబర్ మరి''.

చెవినొప్పి

పేషంట్: చుక్కల మందు పనిచెయ్యడం లేదని మూడు రోజుల క్రితం మీ దగ్గరకు వస్తే...చుక్కలమందుకు బదులు మాత్రలు వాడమని చెప్పారు కదా...! అవి

వాడాక చెవినొప్పి ఎక్కువైంది డాక్టర్! చెప్పాడు.

డాక్టర్: అలా జరగడానికి వీల్లేదే. రోజుకు ఎన్ని మాత్రలు వాడావు...? అడిగాడు.

పేషెంట్: రెండే సర్...ఈ చెవిలో ఒకటి, ఆ చెవిలో ఒకటి వేసుకున్నా... అంతే డాక్టర్....!!!

ఫస్ట్ నేనే

తల్లి: చిన్నీ! మీ క్లాస్‌లో ఎప్పుడన్నా దేనిలోనన్నా ఫస్ట్ వచ్చావా?

చిన్ని: బెల్ కొట్టగానే క్లాస్ ఏం ఖర్మ, మొత్తం స్కూల్లోనే బయటికొచ్చేయడంలో నేనేగా ప్రతిరోజూ ఫస్ట్.

నీ అంగీకారం లేకుండా నీ ఆత్మగౌరవాన్ని ఎవ్వరూ తగ్గించలేరు ●

● స్పెషల్ స్టోరీ

ఐకమత్యానికి ప్రతీక ఓనం

ఈనెల 14న ఓనం సందర్భంగా

ఓనం... నేటి ఆధునిక కాలంలో కూడా అత్యంత శ్రద్ధగా జరుపుకునే అతి ప్రాచీన పండగ.

సంస్కృతీ వారసత్వ పండగ. ఐకమత్యానికి ప్రతీక.

కేరళీయులు జరుపుకునే వ్యవసాయ పండగ. వారు జరుపుకునే అతి పెద్ద పండగ.

మలయాళంక్యాలెండర్‌లో మొదటి మాసమైన చింగంలో ఓనం వస్తుంది. అంటే ప్రతి సంవత్సరం ఆగస్టు చివరలోకానీ, సెప్టెంబర్‌లో కానీ వస్తుంది. గతంలో నెలరోజులపాటు ఈ పండగను జరుపుకునేవారు. ఇప్పుడు పది రోజులపాటు నిర్వహిస్తున్నారు. కేరళ రాష్ట్రంలో ఎక్కడ చూసినా పెద్ద ఎత్తున ఓనం పండగ వాతావరణం కనబడుతుంది. అందరూ ఒక కుటుంబంలా కలిసికట్టుగా ఒకే గొడుగు కింద జరుపుకునే ఓనంకు ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు ఉంది.

తమ సంప్రదాయం ప్రకారం ఆడవారు తెల్లటి చీరలు, మగవారు తెల్లటి పంచె, తెల్లటి చొక్కా, పైన కండువా వేసుకుంటారు. సాంప్రదాయ వంటలు, నృత్యాలు, సంగీతంతో కేరళీయులు ఎక్కడ ఉంటే అక్కడ సందడి నెలకొంటుంది.

కేరళ దేశాన్ని మహాబలిచక్రవర్తి పరిపాలించినట్టు పురాణాలు చెబుతున్నాయి. ప్రతి సంవత్సరం ఆయన తమను పలకరించేందుకు వస్తాడని నమ్మి, ఎదురుచూసే రోజునే ఓనం పండుగగా కేరళీయులు జరుపుకుంటున్నారు. తిరుమరై అడవుల్లో వెలిసిన తిరుమాల్ గర్భగుడిలోని దీపం ఆరిపోయే సూచనలున్న సమయంలో ఓ ఎలుక అటువైపు వెళుతూ ఆ దీపంతో ఉన్న వత్తిని తనకు తెలియకుండానే కదిలించడంతో ఆరిపోబోయిన దీపం ప్రకాశవంతంగా వెలుగుతుంది. ఆ ఫలితంగా ఆ ఎలుక తర్వాత జన్మలో ప్రహ్లాద ఆళ్వారుని మనుమనిగా అవతరించి విశ్వమంతా పూజించే మహాబలి చక్రవర్తిగా రాణించాడని పురాణం చెబుతోంది. తెలియక చేసిన మంచిపని ద్వారా దైవకృపకు పాత్రుడైన బలిచక్రవర్తి తన ప్రజలను కరువు కాటకాల బారిన పడకుండా కంటికి రెప్పలా కాపాడాడని, ప్రజల ఆరాధ్య దైవంగా కొలవడంతో బలిచక్రవర్తి అహంకారం పెరిగిందని పురాణంలో ఉంది. తనకుమించిన ధర్మాత్ముడు, దైవం లోకంలో ఎవరూ లేరని బలిచక్రవర్తి భావిస్తాడు. అతని గర్వాన్ని అణగదొక్కేందుకు భగవంతుడు వామనావతారం ఎత్తడం, బలికి విశ్వరూప దర్శనమిచ్చిన విధానం, మూడో అడుగుగా బలి శిరస్సుపై తన పాదం మోపి వరమిచ్చిన సంగతులు గుర్తు

చేసుకుంటూ ఓనం పండుగను వైభవంగా జరుపుకుంటారు.

పండగ రోజున తాను పొందిన కొత్త అవతారంతో కంటికి రెప్పలా కాచిన ప్రజలను పలకరించడానికి బలిచక్రవర్తి భువికి దిగి వస్తారని కేరళీయుల నమ్మకం. కులశేఖర పెరుమాల్ హయాంలో నెలరోజుల నుండి పది రోజుల పాటు ఓనం పండగను జరుపుకుంటారు. కేరళకు మాత్రమే పరిమితమైన ఈ పండగ ప్రస్తుతం పొరుగు రాష్ట్రాలలో కూడా జరుపుకుంటున్నారు. మత సామరస్యం పెంపొందించే విధంగా అన్ని మతాలవారు ఐక్యతగా జరుపుకుంటున్న ఓనం విదేశాలకు కూడా పాకింది.

ఓనం ప్రత్యేకతలు

రాజా మహాబలికి స్వాగతం పలకటానికి ప్రజలందరూ తమ ఇళ్లను, వ్యాపార సంస్థలను శుభ్రపరచుకుని, అందంగా అలంకరించి, రకరకాల పూలతో రంగవల్లులు వేస్తారు. దీన్ని 'పూక్కలం' అంటారు. అప్పుడే బలి చక్రవర్తి తమ ఇంటికి వస్తాడని భావిస్తారు. ఈ పువ్వుల ఆకృతులు సాంప్రదాయక వృత్తాకారాల నుండి కేరళ ప్రజల జీవితాల సాంస్కృతిక, సామాజిక విషయాలను ప్రతిబింబిస్తూ విలక్షణమైన ఆకృతులుగా పరిణామం చెందాయి. కేరళలోని హిందువులు ఈ పండగకి తమ ఇళ్లలో 'త్రిక్కకర అప్పన్' (వామనుని రూపంలో ఉన్న విష్ణువు' మూర్తిని తమ ఇళ్లల్లో ప్రతిష్టిస్తారు. అలాగే ఈ పండగ వేడుకలలో ఊయలలకు కూడా ప్రాధాన్యత ఇస్తారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాలలో ఇది ఎక్కువగా కనిపిస్తుంది. అందంగా ముస్తాబైన యువతీ యువకులు ఒనప్పాట్ట్ లేదా ఓనం పాటలు పాడతారు. ఎత్తయిన కొమ్మల నుండి వేలాడగట్టిన ఊయలలో ఒకరిని ఒకరు ఊపుకుంటారు.

ఓనంలో ఆకట్టుకునే మరొక ముఖ్య విశేషం 'వల్లంకలి' అనే సర్పాకారపు పడవల పందెం. ఇది పంపానదిలో జరుగుతుంది. వందలమంది పడవ నడిపేవారు పాటలు పాడుతూ, అలంకరించిన పడవలను నడపటం చూడటానికి చాలా కన్నుల పండుగగా ఉంటుంది. 'ఓనం సద్య' అని పిలిచే విస్తారమైన విందు ఓనం ప్రత్యేకతలు. ఈ విందులో సాధారణంగా అరటి ఆకులపైన అన్నంతోపాటు రకరకాల సాంప్రదాయ వంటకాలు వడ్డిస్తారు. కనీసం నాలుగు రకాల పదార్థాలు అయినా చేస్తారు. సాంప్రదాయ ఊరగాయలు, అప్పడాలు, పాలతో చేసిన పాయసం చేస్తారు.

ఓనం పండగ హిందూమతం నుండి ఉద్భవించి దానితో సంబంధం కలిగి ఉన్నప్పటికీ, ఇప్పుడు ఈ పండగను హిందువులు, ముస్లిం

శిరీష

అద్భుతాల ఆలయం

అసమాన నిధి నిక్షేపాలకు, ఎన్నో అద్భుతాలకు, మరెన్నో రహస్యాలకు ఆలవాలం సాగరం అని చెప్తారు. అన్వేషించాలే గాని సాగరంలో ఎప్పటికప్పుడు ఎన్నో అద్భుతాలు ఆవిష్కరించబడుతూ ఉంటాయి. అలాంటి ఒక అద్భుతమే నిష్కళంక మహాదేవ్ మందిరం. అరేబియా సముద్రంలో శివదేవుని ఆలయం. ఉదయమంతా ఆ సముద్రపుటొడ్డునే ఉన్నా మనకు ఆ ఆలయం కనబడదు. ఆలయమంతా సముద్రంలో మునిగిపోయి ఉంటుంది. అక్కడ ఏదైనా ఆలయం ఉందేమో అన్న ఊహ కలిగేలా ఒక ధ్వజస్తంభం మాత్రం కనిపిస్తుంది. కాని మధ్యాహ్నం ఒంటిగంట అయిందంటే చాలు సముద్రం అలా అలా వెనక్కు వెనక్కు వెళ్లిపోయి యుగాలనాటి శివాలయం మనకు చక్కగా దర్శనమిస్తుంది. మళ్లీ రాత్రి ఏడుగంటలయితే చాలు సముద్రపు నీరు ముందుకొచ్చి ఆ ఆలయాన్ని కప్పేస్తుంది. ఇక మనకు ధ్వజస్తంభం తప్ప మరేం కనిపించదు. అంతవరకు అక్కడ మనం చూసిన ఆలయం ఏమైపోయిందా అని అన్వేషణలో పడిపోతాం. నిజంగా అద్భుతమే కదూ! ఈ అద్భుతాన్ని చూడాలంటే గుజరాత్ వెళ్లాల్సిందే.

ఆలయ స్వరూపం

గుజరాత్ రాష్ట్రంలోని భావనగర్ జిల్లాలో కొలియాక్ గ్రామం చేరుకుంటే ఈ అద్భుతాన్ని కనులారా చూడవచ్చు. రాష్ట్ర రాజధాని గాంధీనగర్‌కు 228 కిలోమీటర్ల దూరంలో భావనగర్‌కు ఒక కిలోమీటరు దూరంలో ఉన్న కొలియాక్ గ్రామానికి చేరుకుంటే సమీపంలోని అరేబియా సముద్రంలో ఈ అపురూపమైన ఆలయాన్ని దర్శించుకోవచ్చు. మధ్యాహ్నం ఒంటిగంటయ్యేసరికి సముద్రపు నీరు మెల్లమెల్లగా వెనక్కు మళ్లుతూ భక్తులు ఆలయానికి చేరుకోవడానికి మార్గం సుగమం చేస్తుంది. అలా సముద్రం లోపలికి ఒకటిన్నర కిలోమీటర్లు నడుచుకుంటూ వెళ్లి మందిరానికి చేరుకుంటారు భక్తులు.

పాండవులు నిర్మించిన గుడి

ఈ ఆలయం పాండవులు నిర్మించినదిగా చెప్తారు. ద్వాపరయుగంలో పాండవులకు, కౌరవులకు మధ్య జరిగిన కురుక్షేత్ర సంగ్రామంలో కౌరవులు హతమవడం, పాండవులు విజయులైన విషయం మనం విన్నదే. అయితే ఈ యుద్ధంలో తమకు అత్యంత సమీప బంధువులు, స్నేహితులు, గురుతుల్యులు, ఆత్మీయులు ఇలా ఎంతోమంది హతమవడంతో పాండవులు ఎంతో కలత చెందారట. పైగా వారందరిని హతమొనర్చిన పాపం తమకు చుట్టుకుందని పాండవులు వ్యథ చెందారు. ఆ పాప పరిహారార్థం ఏం చేయాలో సెలవిమ్మని తమకు ఆత్మ బంధువలయిన శ్రీకృష్ణుని వేడుకున్నారు. వీరి వేదనను గమనించిన శ్రీకృష్ణుడు వారికొక నల్లటి జెండాను, నల్లటి ఆవును ఇచ్చి వాటిని తీసుకొని తీర్థయాత్రలు చేయమన్నాడట. అలా యాత్రలు చేస్తున్న సమయంలో ఈ నల్లటి ఆవు, నల్లటి జెండా ఎక్కడయితే తెల్లగా మారతాయో అక్కడ మీపాపం ప్రక్షాళన అవుతుందని చెప్పివారిని యాత్రలకు పంపించాడు. శ్రీకృష్ణుడు చెప్పినట్టుగానే పాండవులు యాత్రలకు బయల్దేరారు. అన్ని ప్రదేశాలకు తిరు గుతూ ప్రస్తుతం నిష్కళంక మహాదేవ్ మందిరం ఉన్న ప్రాంతం అంటే కొయిలాక్ సముద్ర తీరానికి వచ్చేసరికి వారి చేతిలో ఉన్న నల్లటి జెండా, ఆవు రెండూ తెల్లగా మారిపోయాయట. ఆ వెనువెంటనే పాండవులు అయిదుగురి ముందు ఒక్కొక్కరి ముందు ఒక్కొక్క లింగరూపంలో అయిదు లింగాలుగా మహాశివుడు వారికి ప్రత్యక్షమయ్యాడట. అలా తమను కరుణించిన మహాదేవుని పాండవులు పూజించి ప్రార్థనలు చేసారు. అక్కడే పాండవులు తమ ముందు స్వయంభువుగా ఆవిర్భవించిన ఆ అయిదు శివలింగాలు ప్రతిష్ఠించి వాటికి పూజలు చేసి ఆలయాన్ని నిర్మింపచేసారని స్థలపురాణం చెప్తోంది. అక్కడొక సరస్సు కూడా ఉంటుంది. దానినే పాండవ కొలను అని పిలుస్తారు.

పాండవులు పూజించిన లింగాలు

● జీవితంలో ఏదీ సులభంగా దొరకదు. కాని ప్రయత్నిస్తే ఏదీ కష్టం కాదు

అన్నీ అద్భుతాలే

రెండువేల అడుగుల పొడవు, అయిదువందల అడుగులు ఎత్తులో ఉన్న ఈ ఆలయం నలుచదరపు ప్రదేశంలో సముద్రంలోని ఒక చిన్న దీవి లా ఉంటుంది. ఇందులో అయిదు శివ లింగాలు కొలువుతీరి ఉం టాయి. ప్రతి శివలింగం ముందు నందీ శ్వరుడు ఉంటాడు. ఈ ఆలయమే ఒక విచిత్రమనుకుంటే ఇక్కడ తారసపడే విషయాలు మరింత ఆశ్చర్యాన్ని కలిగిస్తాయి. ఈ ఆలయంలో ధ్వజస్తంభం కొన్ని వేల సంవత్సరాల నాటి దిగా చెప్పా రు. అది ప్రతినిత్యం అలల తాకిడికి గురవుతూనే ఉంటుంది. అయినా ఈ ధ్వజస్తంభం ఏమాత్రం చెక్కు చెదరకుండా ఠీవిగా నిలచి ఉండడం ఒక ఆశ్చర్యమయితే, ఇక్కడ జరిగే ఉత్సవాలను ప్రారంభిస్తూ భావనగర్ రాజకుటుంబీకులు ఎగరేసే ధ్వజం మళ్లీ సంవత్సరం వరకు ఏమాత్రం పాడవకుండా అలాగే నిలచి ఉండడం మరొక ఆశ్చర్యం. తండో పతండాలుగా వచ్చే భక్తులు తమ పూజలన్నీ ముగించుకొని రాత్రి ఏడయ్యే సరికి అక్కడి నుంచి వెనక్కు వచ్చేయాలి లేదంటే సముద్రంలో కలిసిపో వడం ఖాయమట. ఇక అంతవరకు తాము స్వయంగా పూజలు చేసిన ఆలయం తాము చూస్తుండగానే సముద్రపు అలలలో కనుమరుగయి పోవడం అత్యంత అద్భుతమైన దృశ్యంగా చెప్తారు. ముఖ్యంగా పౌర్ణమి రాత్రులలో అదృశ్యం చూడడానికి రెండు కళ్లూ చాలవంటారు. దీనిని దర్శించినవారు.

ఆలయ దర్శన సమయాలు

ఈ ఆలయానికి ఎప్పుడు పడితే, అప్పుడు వెళ్లడానికి వీలు కాదు. ఎందుకంటే నిరంతరం సముద్రంలో మునిగి ఉండే ఈ ఆలయం కేవలం మధ్యాహ్నం ఒంటిగంట నుంచి రాత్రి ఏడు గంటల వరకు మాత్రమే మనకు కనబడుతుంది. సుమారు 20 అడుగుల ఎత్తున ధ్వజస్తంభం మాత్రం కనబడుతుంది.

ఉత్సవాలు

ఈ ఆలయం దగ్గర భాద్రపద మాసంలో ఇక్కడ అద్భుతమైన ఉత్స వం జరుగుతుంది. ఈ ఆలయంలో భావనగర్ రాజవంశీకులు వచ్చి జెండాను ఎగరేయడంతో ఉత్సవాలు ప్రారంభమవుతాయి. ఈ జెండా సంవత్సరమంతా అలా ఎగు రుతూనే ఉంటుందట. ఎప్పుడూ ఇది క్రింద పడిపోవడం గాని, పాడయిపోవడం గాని జరగలేదని చెప్తారు. మళ్లీ మరుసటి సంవత్సరం ఉత్సవాల ప్రారంభంలో మాత్రమే జెండాను మార్చడం జరుగుతుంది. శ్రావణమాసపు చివరిరోజయిన అమావాస్య నాడు పాండవులు ఈ మహాదేవుని ప్రతిష్టించారని, అందువలన ఆరోజు మొదలుకొని మరునాటి నుంచి ప్రారంభమయ్యే భాద్ర పదంలో ఇక్కడికి వేలాది మంది భక్తులు వచ్చి పూజలు చేసుకొని ఇక్కడి సముద్రంలో పుణ్యస్నానాలు ఆచరిస్తారు. నదీతీరంలో తమ పితరులకు ఉత్తమగతులు కలగడం కోసంపూజలు చేస్తారు. అస్తికలు కలపడం, తర్పణాలు వదలడం వంటి కార్యక్రమాలు కూడా చేస్తారు. ఇక్కడి సముద్రజలాల్లో తమ బంధువుల అస్తికలు కలపడం వలన వారికి తప్పనిసరిగా మోక్షం లభిస్తుందని భక్తుల ప్రగాఢ నమ్మకం.

ఎలా వెళ్లాలి

ముందుగా గుజరాత్‌లోని భావనగర్‌కు రైలు లేదా విమానాల ద్వారా చేరుకొని అక్కడి నుంచి కొయిలాక్ బీచ్‌కు చేరుకోవచ్చు. భావనగర్ నుంచి కొయిలాక్ చేరడానికి బస్సులు, ఆటోలు దొరుకుతాయి.

మావూరు విజయలక్ష్మి
సెల్ నెం. 9160370290

సాయంత్రం ఏడు తర్వాత అక్కడ ఆలయం ఉందనటానికి చిహ్నంగా నిలిచే ధ్వజస్తంభం

ఆలయ సందర్శనకు తరలిన భక్తులు

శివ పూజకు వేళాయె...

చెడు అలవాట్లను మార్చుకోకపోతే అవి త్వరలోనే అవసరంగా మారతాయి ●

అన్ని నక్షత్రాలు లేవు

ఆంగ్లమూలం: విభోర్ అగర్వాల్
అనువాదం: కొల్లూరి సోమశంకర్

'ఒకటి... రెండు... నాలుగు..'

''కాదు... నువ్వు మధ్యలో 'మూడు' చెప్పడం మర్చిపోయావు...'' తన మూడేళ్ల కూతురు రిద్ధికి లెక్క పెట్టడం నేర్పడంలో ఇబ్బంది పడుతున్నాడు సిద్ధార్థ. ఛార్ట్‌లో మూడు ద్రాక్షలున్న బొమ్మ మీద పాప వేలు పెట్టించి 'మూడు' అన్నప్పుడల్లా, పాప ఐదు ద్రాక్షలున్న బొమ్మ మీదకి వేలిని జరిపేసి, 'మూడు' అని గట్టిగా అరిచి, గర్వంగా నవ్వుతూ నాన్నకేసి చూసేది. సిద్ధార్థ అలసిపోయాడు. పాపకి లెక్క పెట్టడం నేర్పడం తన వల్ల కాదనుకున్నాడు.



ఇంతలో అతడిని రక్షించడానికన్నట్లు మొబైల్ ఫోన్ మోగింది. పాపని మూడు చక్రాల సైకిల్ తొక్కుకోమని చెప్పి, ఫోన్ మాట్లాడ సాగాడు.

''హలో!'' అని మెల్లగా, అలసిన స్వరంలో అన్నాడు. ఫోన్ చేసినది అతని భార్య యశస్విని. పాపతో భర్త పడుతున్న అవస్థ తెలుసుకున్న ఆమె, తాను పందెం గెలవబోతున్నానని అర్థమై చిన్నగా నవ్వింది.

''ఎందుకు నవ్వుతున్నావ్?'' అమాయకంగా అడిగాడు సిద్ధార్థ.

''ఎందుకా, అది విజయానికి సంకేతం. నేను పందెం గెలవబోతున్నాను. నువ్వు ఓడిపోతున్నావు కదా. ఇంకో రెండోది, నువ్వు నీ గ్రాడ్యుయేట్ విద్యార్థులకి పాఠాలు ఎలా చెబుతావా అని అనిపించి''

''రిద్ధికి అంకెలు నేర్పడం నీవల్ల కాదు, చుక్కలు కనబడుతున్నాయి కదా...''అని ఆమె ఏడిపిస్తుంటే, విసుగుని అణుచుకుంటూ, ఉడుక్కుంటూ.. ''సరే, గుడ్ నైట్'' అంటూ ఫోన్ పెట్టేశాడు.

అయితే ఆమె చేసిన వ్యాఖ్య సిద్ధార్థ మనసులో నాటు కుపోయింది. ఇంతలో మెరుపులా అతనికి ఓ ఆలోచన తట్టింది. పాపని తీసుకుని మేడ మీదకి వెళ్లాడు. అప్పటికే చీకటి పడింది. మబ్బుల్లేని ఆకాశంలో వేలాది నక్షత్రాల వెలుగు తప్ప వేరే ప్రకాశం లేదు. ఆకాశాన్ని చూసి రిద్ధి అబ్బుర పడింది. సంతోషంతో గెంతులు వేసింది. చప్పట్లు కొడుతూ, కేకలు పెట్టింది. సిద్ధార్థ తన చిన్నారి కూతురి దగ్గర నిలబడి పాపనే చూస్తున్నాడు. ఈ పాప తొందరగా ఎదిగిపోయి, ఇలా ఆనందాన్ని సంబరంగా జరుపుకునే బాల్యపు లక్షణాన్ని పోగొట్టుకుం టుంది గదా అనుకున్నాడు.

పాపని ఎత్తుకున్నాడు. ''ఆకాశంలో మెరుస్తున్న చుక్కలు కనబడుతున్నాయా?'' అడిగాడు, పాప తలూపింది.

''మనం ఒక ఆట ఆడదాం. నువ్వు ఆ చుక్కల్ని లెక్కబెట్టాలి. పది చుక్కల్ని లెక్కపెడితే, నీదొక కోరిక తీరుతుంది... నిజం...'' అన్నాడు.

పాప తబ్బిబ్బుగా ఆకాశం కేసి చూసింది. ఏ నక్షత్రానితో, మొదలు పెట్టాలో తనకి అర్థం కాలేదు. బాగా మెరుస్తున్న ఓ నక్షత్రాన్ని ఎంచుకుని తన సమస్య నించి బయటపడింది. మెల్లిగా వేళ్లు చాపి లెక్కపెట్టసాగింది. ''ఒకటి... రెండు...(అద్భుతంజరిగింది...)మూడు...నాలుగు...అయిదు... ఆరు..ఏడు...ఎనిమిది... తొమ్మిది...పది....''అంకెల్ని సరిగ్గా చెప్పగలిగినందుకు సంతోషంగా మళ్లీ గెంతులేసింది. సిద్ధార్థ గర్వంగా పాపని దగ్గర తీసుకొన్నాడు. ''నాన్నా నాకు చాక్లెట్ కావాలి'' అంది రిద్ధి. సిద్ధార్థ నవ్వి, పాపని ముద్దు పెట్టుకుని, కిందకి తీసుకెళ్లాడు. ఫ్రిజ్‌లోంచి ఓ చాక్లెట్ తీసిచ్చాడు. తండ్రి కేసి చూసి నవ్వేసి, చాక్లెట్ తీసుకుని తుర్రుమంది పాపాయి.

***

సిద్ధార్థ పాప ఏదడిగినా ఇచ్చేవాడు. కాని అంకెలు సరిగ్గా చెప్పగలిగితేనే. అందుకని తనకేం కావాలనుకున్నా రిద్ధి చీకటిపడ్డాక గబగబా మేడ ఎక్కి నక్షత్రాలని లెక్కపెట్టడం మొదలుపెట్టేది. ఈవిధంగా తను ఓ బార్బీ డాల్ ఇల్లు. కొత్త మూడు చక్రాల సైకిల్. తనకిష్టమైన రాజకుమారి డ్రెస్, ఓ టెడ్డీబేర్ సంపాదించింది.

పుట్టింట్లో కొన్ని రోజులుండి వచ్చిన యశస్విని ప్రయాణ బడలికతో సోఫాలో జారబడి, నుదుటి మీద చెమట తుడుచుకుంటూ, ''రిద్ధీ...బంగారం..'' అంటూ పాపాయిని పిలిచింది. సీతాకోకచిలకగా తుళ్లుతూ, గెంతుతూ వచ్చి అమ్మ ఒడిలోకి దూకింది రిద్ధి. పాపాయి మొహంలో సంతోషం, కళ్లలో మెరుపు చూసి సంబరపడుతూ, కూతుర్ని లాలించసాగింది యశస్విని. చాలారోజుల తర్వాత అమ్మ కనబడే

● నీ సందేహం తీర్చడానికి ఎవరూ లేనప్పుడు నీ అనుభవమే నీకు మార్గదర్శి

సరికి-రిద్ధి కూడా అమ్మ ఒడిలోనే కూర్చుండి పోయింది. పాపాయి తల నిమురుతూ, ''అంకెలు నేర్చుకున్నావా తల్లీ...'' అనడి గింది. అంతే ఒక్కసారిగా పాపాయికి హుషా రొచ్చింది. ఏకబిగిన అంకె 'వందా' అని చెప్పి ఆయాసపడింది. యశస్విని ఆశ్చర్యా నికి అంతులేదు. పాపాయికేసి అబ్బురంగా చూస్తూ, హ్యాండ్ బ్యాగ్‌లోంచి వెయ్యి రూపా యల నోటు తీసింది. పందెం ఓడినందుకు సిద్ధార్థకి ఇవ్వడానికి.

సాయంత్రం సిద్ధార్థ ఆ వెయ్యి నోటుని అటూ ఇటూ ఆడిస్తూ, భార్యని ఉడికించ సాగాడు. యశస్విని చాలా ఆత్రుతగా ఉంది-ఏం చేసి భర్త పాపకి అంకెలు నేర్పించాడా అని, ఎన్నిసార్లు అడిగినా సిద్ధార్థ సమాధా నం దాటవేశాడు.

ఓరోజు రాత్రి సమయంలో దాహమేసి మంచినీళ్లు తాగడానికి నిద్రలేచింది యశ స్విని. పక్కన భర్త. పాపాయి లేరు. మేడ మీదకి దారితీసే తలుపు తెరిచి ఉండడం గమ నించింది. నీళ్ల మాట వదిలి మెట్లెక్కి డాబా మీదకి వెళ్లింది. అక్కడ ఆకాశంలోకి చూస్తూ రిద్ధి అంకెలు లెక్కపెడుతోంది. 'మూలొంద లయాబయ్...' అంది. సిద్ధార్థ పక్కన కూర్చు ని ఉన్నాడు. ''ఏం చేస్తున్నారిక్కడ?'' అడి గింది యశస్విని. ''అమ్మా...నేను నాల్గొం దలు దాకా సరిగ్గా అంకెలు చెబితే నాన్న నాకు రెండు చక్రాల సైకిల్ కొనిస్తానన్నారు'' అంటూ తియ్యటి గొంతుతో, అమాయకంగా చెప్పింది పాపాయి.

రహస్యమేమిటో యశ్వసినికి తెలిసి పోయింది. పాపకి అంకెలు నేర్పడానికి భర్త ఎన్నుకున్న ఉపాయం ఆమెకి బాగా కోపం తెప్పించింది. మాట్లాడాలంటూ కిందకి పిల్చి, హాల్లో సమావేశం ఏర్పాటు చేసింది. తప్పు చేసిన వాళ్లలా తలవంచుకుని కూర్చు న్నారు తండ్రీ కూతుళ్ళు. ''ఇది సరైన పద్ధతి కాదు సిద్ధూ. పిల్లని పాడు చేస్తున్నావు. పిల్లకి తప్పుడు నమ్మకాలు కల్గిస్తున్నావు. భవి ష్యత్తులో ఇది ఎంతో నష్టం కలిగిస్తుంది'' అంటూ వాదించింది. ఆమె మాటలు వింటు న్నట్లు నటించిన తండ్రీకూతుళ్లూ...ఇకపై అలా చేయమని మాట ఇచ్చారు.

***

ఓరోజు మధ్యాహ్నం వంటకోసం కూ రలు తరుగుతుండగా, తల తిరిగినట్లని పించింది యశస్వినికి, కత్తిపీట పక్కనబెట్టి, వెళ్లి కాసేపు పడుకుంది. కాని నొప్పి భరించ లేనంతగా ఉండడంతో, ఇంట్లో ఉన్న మందు లన్నీ వేసుకుని చూసింది. అయినా ఉపయో గం లేకపోయింది. సిద్ధార్థ ఇంటికొచ్చేసరికి భార్య చాలా మగతగా కనిపించింది. వెంటనే డాక్టర్ దగ్గరికి తీసుకువెళ్లాడు. ఆయన ఏవో చిన్న చిన్న పరీక్షలు చేసి, ఎంఆర్ఐ స్కాన్, ఇంకా ఏవో పరీక్షలు చేయించమని చెప్పాడు. ఫలితాలు వెల్లడవడానికి వారం రోజులు పడుతుందని చెప్పారు. భార్యాభర్తలు ఇంటికి వచ్చేసరికి పాపాయి ఎదురొచ్చింది. అమ్మ మొహంలో ఆందోళన చూసిన పాపాయి నెమ్మదిగా అమ్మ ఒళ్లోకి చేరింది. పాపని తన ఒళ్లోకి తీసుకుని నెమ్మదిగా నిమురుతూ, నిద్రపుచ్చాడు సిద్ధార్థ. పరీక్షల ఫలితాలొ చ్చాయి. మెదడు పై భాగంలో పొరలా ఉండే పదార్థానికి దిగువన ఎడమవైపు ట్యూమర్ ఉందని తేలింది. దిగ్భ్రాంతికి లోనయ్యారు భార్యభర్తలిద్దరూ. చెదిరిన గుండెతో, వణుకు తున్న కాళ్లతో ఇంటికి చేరారు. పాపాయి తన బొమ్మ స్కూటర్‌తో ఆడుకుంటోంది. నిశ్శ బ్దంగా కూర్చుని, నీరు నిండిన కళ్లతో పాపా యి ఆడుకోవడాన్ని చూడసాగారు. పాప ఆటను చూసి యశ్వసిని చిన్నగా నవ్వుకుంది. ఆ క్షణంలోనే సిద్ధార్థ ఓ నిర్ణయం తీసుకున్నా డు. ఎంత ఖర్చయినా పర్వాలేదు. బ్రతికే అవకాశాలు ఎంత తక్కు వైనా పర్వాలేదు. యశస్వినికి చికిత్స చేయించాలని. అమ్మా, నాన్న నిద్రపోయాకా రిద్ధి నెమ్మదిగా లేచి తలుపు తీసుకుని మేడ మీదకి వెళ్లింది. ఆకాశంలోని నక్షత్రాలను అబ్బురంగా చూస్తూ, వాటిని లెక్కపెట్టడం మొదలు పెట్టింది. ఆ రాత్రి ఐదువందల వరకూ లెక్క పెట్టింది. రహస్యంగా ఓ కోరిక కోరు కుంది.

ఆమె అనుమతి కోసం సిద్ధార్థ ఇంటికి వచ్చినప్పుడు యశస్విని పాపతో ఆడు కుంటూ- రిద్ధి చెబుతున్న కథలు వింటోంది. విషయం వింది. ఓ గంట సేపటికి పైగా రోదించి, చివరికి అంగీకారపత్రాన్ని పరిశీలించింది. సంతకం చేయాల్సిన చోటుని పదే పదే చూడసాగింది. తన సొంత డెత్ సర్టిఫికెట్ పై సంతకం చేస్తున్నట్లు భావించింది. చివరికి, మనోబలాన్ని కూడగట్టుకుని జీవితాన్ని పణంగా పెట్టి సంతకం చేసింది.

మూడు నెలల పాటు కీమోథెరపీ చేయించాకా, ఆ బాధ భరించలేని యశస్విని-ఇక చాలనుకుంది. పైగా ఎన్ని పరీక్షలు చేయించినా పెద్దగా గుణం కనబడడం లేదు. ఇంటికి వెళ్లి, తన చివరి రోజులని కుటుంబం తో సంతోషంగా గడపాలనుకుంది. అయితే సిద్ధార్థ అంత సులువుగా ఒప్పు కోలేదు.

రిపోర్టులన్నీ తీసుకుని డాక్టరుని కలిసా డు. ఆఖరి అవకాశంగా శస్త్రచికిత్స చేద్దా మని అన్నారాయన. ఆపరేషన్ చేసినా, యశస్విని జీవించే అవకాశాలు స్వల్పమని హెచ్చరిం చారు. బాగా ఆలోచించుకుని రమ్మని చెప్పా రు. పైగా నిర్ణయం తీసుకోవలసింది యశస్వి నే అని చెప్పారు.

ఆమె అనుమతి కోసం సిద్ధార్థ ఇంటికి వచ్చినప్పుడు యశస్విని పాపతో ఆడుకుం టూ- రిద్ధి చెబుతున్న కథలు వింటోంది. విష యం వింది. ఓ గంట సేపటికి పైగా రోదించి, చివరికి అంగీకారపత్రాన్ని పరిశీలించింది. సంతకం చేయాల్సిన చోటుని పదే పదే చూడ సాగింది. తన సొంత డెత్ సర్టిఫికెట్‌పై సంత కం చేస్తున్నట్లు భావించింది. చివరికి, మనో బలాన్ని కూడగట్టుకుని జీవితాన్ని పణంగా పె ట్టి సంతకం చేసింది.

***

ఆపరేషన్ కొద్దిసేపటిలో మొదలవుతుం దనగా, సిద్ధార్థ కారిడార్‌లో చాలా అశాంతి గా తిరగసాగాడు. అక్కడున్న ఓ ఇనుప బల్ల పై నిస్సత్తువగా కూలబడి, స్ట్రెచర్ మీద తీసు కు రాబడే యశస్విని కోసం ఎదురు చూడ

దేవుడు మనకు విజయాలనందివ్వడు. విజయానికి కావలసిన శక్తిని మాత్రమే ఇస్తాడు ●

రిద్ధి ఇంకా లెక్క పెడుతూనే ఉంది. దాదాపు రెండు వేల దాకా వచ్చింది. ఇంకా ఆపేట్టు లేదు. రాత్రి ముగిసింది. ఆకాశంలో వెలుగురేఖలు ప్రసరించసాగాయి. పాపం రిద్ధి, నక్షత్రాలని లెక్క పెడుతూనే నిద్రలోకి జారిపోయింది. సూర్యోదయం కోసం మేడ మీదే వేచి చూశాడు సిద్ధార్థ. అయితే పాప కోరిక తీరడానికి కావలసినన్ని నక్షత్రాలు ఆకాశంలో లేవని సిద్ధార్థకి తెలుసు. తొలికిరణాలు నులివెచ్చగా అతని నుదుటిని తాకాయి.

సాగాడు. కాసేపటికే వైద్యుల బృందం ఆపరేషన్ థియేటర్‌లోకి ప్రవేశించింది. వారి వెనుకగా ఓ స్టాఫ్ నర్స్ స్ట్రెచర్‌ని తోసుకుంటూ లోపలికి వెళ్లింది. మరో నర్స్ థియేటర్ భారీ తలుపులను మూసింది.

అతనికి ధైర్యం చెప్పడానికి యూనివర్శిటీ నుంచి అతని మిత్రులు ఆసుపత్రికి వచ్చారు. వాళ్లిద్దరిది ఎంత అందమైన జంటో తలుచుకున్నారు. కాలేజీ నాటి ప్రేమికులు- దంపతులై- అందమైన జీవితం గడిపిన సంగతి జ్ఞాపకం చేసుకున్నారు. ముఖ్యంగా వాళ్ల ప్రేమలో ముందు చొరవ చూపింది సిద్ధార్థే.

ఆమె అందమైన కళ్లు, ముఖం మాత్రమే కాదు. వ్యక్తిత్వమూ ఆకట్టుకుంది. సిద్ధార్థని. ఆమె కోసం కాలేజీ బయట ఎదురు చూసేవాడు. తను ఫిజిక్స్ చదువుతున్నా యశ్విని చూడడం కోసం, హిస్టరీ క్లాసులో కూర్చునేవాడు.

పాప వచ్చి, తన ప్యాంటు పట్టుకుని లాగుతుంటే- నీరు నిండిన కళ్లతో చిన్నగా నవ్వడానికి ప్రయత్నించాడు సిద్ధార్థ.

''నాన్నా అమ్మ కావాలి'' అంది రిద్ధి.

పాప కళ్లలోకి సూటిగా చూస్తూ, ఎత్తుకున్నాడు.

''నీ కోరిక తీరాలా?''

అడిగాడు. పాప తలూపింది. పాపని ఆసుపత్రి మేడ మీదకి తీసుకువెళ్లాడు.

ఆకాశమంతా మినుకుమినుకు మంటున్న నక్షత్రాలతో నిండి ఉంది. ఆ మేడ మీద నుంచి చూస్తుంటే అవెంతో క్రిందకి, పాపకి చాలా దగ్గరగా ఉన్నట్లు కనిపిస్తున్నాయి. పైనుంచి నగర దృశ్యం కూడా అద్భుతంగా ఉంది.

''నీ కోరిక తీరాలంటే- నువ్వు ఆకాశంలో ఉన్న అన్ని నక్షత్రాలను లెక్క పెట్టాలి...'' అన్నాడు సిద్ధార్థ. ఓక్షణం పాటు నాన్నని తేరిపార చూసింది. సవాలును స్వీకరిస్తున్నట్లుగా లెక్కించడం మొదలు పెట్టింది.

లెక్కిస్తూనే ఉంది. ఆపడం లేదు. సిద్ధార్థ నక్షత్రాలకేసే దిగులుగా చూడసాగాడు. ఓ గంట గడి చింది. రిద్ధి ఇంకా లెక్కపెడుతూనే ఉంది. దాదాపు రెండు వేల దాకా వచ్చింది. ఇంకా ఆపేట్టు లేదు. రాత్రి ముగిసింది. ఆకాశంలో వెలుగురేఖలు ప్రసరించసాగాయి.

పాపం రిద్ధి, నక్షత్రాలవి లెక్కపెడుతూనే నిద్రలోకి జారిపోయింది.

సూర్యోదయం కోసం మేడ మీదే వేచి చూశాడు సిద్ధార్థ. అయితే పాప కోరిక తీరడానికి కావలసినన్ని నక్షత్రాలు ఆకాశంలో లేవని సిద్ధార్థకి తెలుసు.

తొలి కిరణాలు నులివెచ్చగా అతని నుదుటిని తాకాయి.

***

యశస్విని చాలా నిర్వికారంగా ఉంది. అనెస్థీషియా ప్రభావంతో ఆమె కనులు మూతలు పడ్డాయి. తన కపాలాన్ని కోసిన సంగతి కూడా ఆమెకి తెలి యదు. తనకున్న అద్భుతమైన స్మృతులలో తను కలకాలం ఉంటుంది. సుదీర్ఘకాలం పాటు నిలుపుకున్న స్వప్నాలలో నిలిచి ఉంటుంది. పాప తోటలో ఆడుకోడం, ఉయ్యాల ఊగడం ఆమె మనసులో నిలిచిపోయిన అందమైన జ్ఞాపకాలు. హార్ట్ రేట్ మానిటర్ బీప్ ఆగిపోయిన సమయానికి ఆమె పెదాలపై ఓ ఉజ్వలమైన చిరునవ్వు?

***

సిద్ధార్థ గబగబా మేడ దిగి వచ్చి డాక్టర్లను కలిశాడు.

అతనికి తెలపడానికి వారి వద్ద విశేషాలేమీ లేవు. సంతాపం తప్ప! క్రుంగిపోయిన ముఖంతో పాపకేసి చూశాడు. పాపకింకా ఆత్రుతగానూ, ఆశ్చర్యంగానూ ఉంది. పాపని ఎత్తుకుని నుదిటి మీద ముద్దుపెట్టాడు.

''నాన్నా అమ్మ కావాలి'' అంటూ ఏడ్వసాగింది.

దుఃఖాన్ని అతి కష్టం మీద అణుచుకుంటూ...

''అన్ని నక్షత్రాలు లేవమ్మా...'' అన్నాడు గద్గద స్వరంతో.

***

పదిహేనేళ్లు గడిచిపోయాయి. ఇప్పటికీ ప్రతీ రాత్రి రిద్ధి మినుకుమినుకుంటున్న నక్షత్రాలని లెక్కబెడుతూనే ఉంటుంది.

ఒకే ఒక కోరిక కోసం..

●

● అతిగా అరవటం వలన మాట విలువ, అనవసరంగా ఏడవటం వలన కన్నీటి విలువ తగ్గిపోతుంది

మానవత్వం ఇంకా బతికే ఉంది

ఒక వ్యక్తి రెస్టారెంట్‌కి వస్తాడు. కేవలం 0.37 డాలర్ల విలువ చేసే వస్తువు కొనుగోలు చేస్తాడు. వెయిటర్‌కి మాత్రం 500 డాలర్లు టిప్ క్రింద ఇస్తాడు. వెయిటర్ కోసం ఒక మెసేజ్ వదిలి వెళ్ళిపోతాడు. ఈ కథ వింటే మీరు కూడా ఉద్విగ్నులవుతారు. వినడానికి కొంత ఆశ్చర్యంగా ఉన్నా ఇది మాత్రం నిజం.

మీరు ఎప్పుడైనా హోటల్ రెస్టారెంట్‌కి వెళ్లినప్పుడు భోజనం చేస్తారు. వెయిటర్‌కి రూ. 50-100 లోపు టిప్ ఇస్తారు. కానీ అమెరికాలోని డల్లాస్‌లో వెయిటర్‌తో జరిగిన ఈ అనుభవం గూర్చి తెలుసుకుంటే మీరు కూడా ఉద్విగ్నులవుతారు.

డల్లాస్ ఎప్లిబీ రెస్టారెంట్‌లో పనిచేసే కాసే సిమోన్స్ పేరుగల ఒక వెయిటర్‌కి ఒక కస్టమర్ టిప్ రూపేణా 500 డాలర్లు ఇచ్చేశాడు. ఆశ్చర్యకరమైన విషయం ఏమిటంటే రెస్టారెంట్‌లో అన్నింటికంటే తక్కువ ఖరీదు గల వస్తువుని

కొనుగోలు చేసి ఏకంగా 500 డాలర్లను టిప్ రూపేణా ఇవ్వడమే. కేవలం 0.37 డాలర్ల విలువ చేసే ఆర్డర్ ఇచ్చాడు.

సిమోన్స్‌కి ఈ టిప్ ఇస్తూ కస్టమర్ న్యాప్‌కిన్ మీద ఒక నోట్ రాసాడు. ''మీరు మా అమ్మని సంతోషపెట్టారు. నా తండ్రి చనిపోయిన తర్వాత నేను మా అమ్మను ఇంత సంతోషంగా ఉండటం చూడలేదు'' అని ఆ నోట్ మీద రాసాడు.

ఒక రోజు ముందే సిమోన్స్ ఒక గ్రోసరీ స్టోర్ వెళ్లాడు. అక్కడ సామాను ఖరీదు చేశాడు. అప్పుడు తన దృష్టి వృద్ధ మహిళ మీద పడింది. ఆమె విచారంగా కనిపించింది. అందరూ ఆమె పక్క నుంచి వెళుతున్నారు. కానీ సిమోన్స్ వృద్ధ మహిళ వద్దకు వచ్చి పలకరించారు. ఆమెకు కావాల్సినవి కొనిచ్చాడు. అప్పట్నుంచి వృద్ధ మహిళ చాలా సంతోషంగా ఉండసాగింది.

ఈ విషయం తెలుసుకున్న ఆమె కుమారుడు సిమోన్స్ దగ్గరికి వచ్చి 500 డాలర్ల టిప్ ఇచ్చాడు.

ఇండియాలో ఫేమస్ చోర్‌బజార్లు

చోర్ బజార్ గూర్చి వినే ఉంటారు. కానీ ఇక్కడి వాస్తవికత గూర్చి చాలా తక్కువ మందికి తెలుసు. తక్కువ ధరలో సామాగ్రి తీసుకునే క్రమం లో ఇక్కడికి వస్తుంటారు. దేశంలోని ఐదు పెద్ద బజార్ల గూర్చి తెలుసుకుందాం. ఇక్కడ దొంగతనం అయిన వస్తువులు దొరుకుతాయి. దొంగతనం అయిన బూట్లు, ఫోన్, మొబైల్ , గాడ్జెట్స్, ఆటోస్పేర్‌పార్ట్స్ నుంచి కారు వరకు అమ్ముతుంటారు. దేశంలోని ఈ చోర్‌బజార్లలో దొంగతనం అయిన వాహనాలు మార్పు చేసి అమ్ముతుంటారు.

ఇక్కడ తమ వాహనాలు లేదా బైక్ నిలబెట్టకూడదు. పొరపాటున వాహనం పార్క్ చేస్తే దాని స్పేర్‌పార్ట్స్ చోర్ బజార్ దుకాణాల్లో దర్శనమిస్తాయి. దేశంలోని ఈ బజార్లు గురించి తెలుసుకోండి.

ముంబాయి చోర్‌బజార్

ముంబాయి చోర్ బజార్ దక్షిణ ముంబాయి మటన్ స్ట్రీట్ మహమ్మద్ అలీ రోడ్ వద్ద ఉంది. ఈ మార్కెట్ దాదాపు 150 ఏళ్ల నుంచి ఉంది. తొలుత దీన్ని 'షోర్ బజార్' అని పిలిచేవారు. షోర్ అంటే అరవడం. ఇక్కడ అరుస్తూ అమ్ముతుంటారు. రాను రాను ఇది చోర్ బజార్‌గా మారిపోయింది.

ఢిల్లీ చోర్ బజార్

ఇది దేశంలోని పురాతన చోర్ బజార్. తొలుత ఇక్కడ సండే మార్కెట్ ఎర్రకోట వెనుక ఉండేది. ఇప్పుడు దరియాగంజ్ లోని నావెల్టీ, జామా మసీదు దగ్గర ఉంది.

సోతీ గంజ్

యూపీలోని మీరట్ పట్టణంలో సోతీ గంజ్ ఉంది. దొంగతనం చేసిన వాహనాలు, స్పేర్‌పార్టులకు ఇది అడ్డాగా ఉంది. అన్ని వాహనాల ఆటో పార్ట్‌లు ఇక్కడ దొరుకుతాయి. ఇక్కడ చోరీ చేసిన, పాత వాహనాలు, యాక్సిడెంట్ అయిన వాహనాలు ఎక్కువగా దొరుకుతాయి.

చిక్‌పేట్

ఢిల్లీ, ముంబాయి చోర్ బజార్లతో పోలిస్తే బెంగళూరు తక్కువ ఫేమస్ అని చెప్పొచ్చు. ఈ మార్కెట్ బెంగళూరులోని చిక్‌పేట్‌లో ఆదివారం నాడు ఉంటుంది. ఇక్కడ సెకండ్ హ్యాండ్ గూడ్స్, గ్రామ్‌ఫోన్, దొంగతనం అయిన గాడ్జెట్స్, కెమెరా,యాంటిక్, ఎలక్ట్రానిక్ ఐటమ్స్,తక్కువ ధరలో జిమ్ ఎక్విప్‌మెంట్ దొరుకుతుంది. ఈ మార్కెట్ లోకల్ మార్కెట్ మాదిరిగానే ఉంటుంది.

పుదు పెతాయ్

సెంట్రల్ చెన్నయ్‌లో ఉన్న ఆటోనగర్‌లో పురాతన, దొంగతనం అయిన కార్లు మాడిఫై చేస్తారు. ఇక్కడ వేలసంఖ్యలో దుకాణాలు ఉన్నాయి. ఈ దుకాణాలు వాహనాల ఒరిజినల్ స్పేర్ పార్ట్స్ బదిలీ చేయడానికి ఫేమస్ అని చెప్పొచ్చు.

ఒక వాంతితో తండ్రీ కొడుకుల దశ తిరిగింది



సామాన్య మానవుడికి వాంతు చూస్తే రోత పుడుతుంది. కానీ ఈ తండ్రీకొడుకులకు మాత్రం రోత పుట్టలేదు కానీ స్థితిమంతులను చేసింది. యునైటెడ్ కింగ్‌డమ్ వెస్టన్ సూపర్ ఫెయిర్‌లోలో ఒక విచిత్రమైన సంఘటన వెలుగులోకి వచ్చింది. ఇది నమ్మశక్యం కాని నిజం.

సముద్రంలోని తిమింగలం వాంతి చేసుకుంది. ఈ వాంతి తండ్రీ కొడుకులను స్థితిమంతులను చేసింది. 67ఏళ్ల డెరిక్, 39 ఏళ్ల ఆయన కొడుకు టామ్ ఒకరోజు బీచ్‌వద్ద వాక్ చేస్తున్నారు. సముద్రంలోని తీర ప్రాంతంలో వాక్ చేస్తున్న వీరికి ఒక ప్రాంతం నుంచి అదోరకం వాసన వస్తోంది. ఇక్కడ అక్కడ చూసేసరికి వింతైన ఆకారం కనిపిస్తుంది. ఇది విలువైన ఎంబర్‌గ్రీస్. తిమింగళం వాంతి చేసుకోవడం వల్ల దొరికిందని శాస్త్రవేత్తలు నిర్ధారించారు. ఎంబర్ గ్రీస్ మోము వంటి పదార్థం. పర్ఫ్యూమ్ తయారీకి వినియోగిస్తారు. 6 నుంచి 8 అంగుళాలు ఉంటుంది. ఉప్పు, సూర్య కిరణాల వల్ల దీని ఆకారం వింతగా మారిపోయింది. దీని విలువ 65వేల డాలర్ల ధర పలుకుతుంది.

- బి. శ్రీనివాసాచారి

నిన్ను చూసి చప్పట్లు కొట్టే పది వ్రేళ్ల కన్నా కన్నీరు తుడిచే ఒక్క వేలు మిన్న •

కథ

డబ్బు కాసే చెట్టు

శంఖవరంలో ఉండే శశిధర్ ఏడవ తరగతి చదువుతున్నాడు. అయిదవ తరగతి వరకూ వాళ్ల గ్రామంలోనే పాఠశాల ఉంది. ఆపైన ఉన్నత పాఠశాల చదువు. చదువుకోవాలంటే ప్రక్క గ్రామం వెళ్లాల్సిందే. శశిధర్ తోటి పిల్లలతో కలిసి నడచి వెళ్లి వస్తూ ఉండేవాడు.

ఆ ఏడాది తనతో వచ్చేవాళ్లలో ఒకళ్ళిద్దరు కొత్తగా సైకిల్ కొనుక్కోవడంతో... అప్పుడప్పుడూ స్నేహితులు సైకిల్ ఎక్కించుకున్నా... తొక్కడానికి ఇబ్బంది పడేవారు. ఆ కారణంగా శశిధర్ తనకి కూడా ఓ సైకిల్ ఉంటే బాగుండును అనుకున్నాడు.

"నాన్నా మా స్నేహితులు అందరూ సైకిళ్ళు కొనుక్కున్నారు. నాకూ కొనవా" అడిగాడు తండ్రి అచ్యుతరామయ్యని. అచ్యుత రామయ్య ఓ సామాన్య కౌలు రైతు. అతనికి ఊరిలో చిన్న ఇల్లు మాత్రమే ఉంది. కౌలు పోను మిగిలినదే అతని జీవనాధారం.

"ఇప్పటికిప్పుడు సైకిల్ అంటే ఎలా! ఈ ఏడాది ఎలాగో గడుపు వచ్చే ఏడాది చూద్దాంలే" అన్నాడు.

"నడచి వెళితే అరగంట పడుతుంది. అదే సైకిల్ అయితే పది నిముషాలు చాలు. ఆ టైము కలిసి వస్తే... ఇంకా బాగా చదువుకోవచ్చు" చెప్పాడు.

"అంత తొందర అయితే ఎలా.... మనింటిలో ఏమైనా డబ్బు కాసే చెట్టు ఉందనుకున్నావా. ఓపిక పడితే అన్నీ వస్తాయి" అని నచ్చచెబుతుండగానే.... పక్కింటి సర్పంచ్, ఆదర్శ రైతు, అయిన గోవిందు వచ్చాడు.

"నిజంగానే.. మీ ఇంట్లో డబ్బు కాసే చెట్టు ఉంది బాబాయ్. అదేమిటో నీకూ తెలుసు" అన్నాడు నవ్వుతూ. ఆ మాటకి ఆశ్చర్యంగా చూసాడు అచ్యుతరామయ్య.

గోవిందు అన్నయ్య వచ్చాడంటే... ఏదైనా ఉపాయం చెబుతాడని అనుకున్నాడు శశిధర్.

"మీ ఇంటి వెనుక పెరటిలో ఉన్న మామిడిచెట్టే... డబ్బు కాసే చెట్టు. ఇప్పుడే కాపు మొదలైంది. దాన్ని జాగ్రత్తగా చూసుకున్నావంటే... ఈ ఏడాదే వాడి కోరిక తీర్చవచ్చు" చెప్పాడు.

"నీ ఆలోచన బాగానే ఉన్నా చెట్టుకి కాపు నిలబడనివ్వవు చిలకలు. ఇప్పటికే ఎన్ని పిందెలు కొట్టేసాయో చూడు" అంటూ గోవిందుని మామిడిచెట్టు దగ్గరకు తీసుకువచ్చి చూపించాడు అచ్యుత రామయ్య.

చెట్టు చుట్టూరా సగం కొట్టేసిన చిన్న పిందెలు అనేకం రాలి ఉన్నాయి. పైన చిలకలు కీచుకీచుమంటూ అరుస్తూ గోలగోలగా తిరుగుతున్నాయి.

"నేను పక్షులద్వేషిని కాదు బాబాయ్ వాటి ఆహారం అవి తింటాయి. అలా అని చూస్తూ ఊరుకుంటే ఎలా...పక్షుల బారి నుండి కొంతలో కొంత అయినా, ప్రకృతి సంపదను మనం కాపాడుకోవాలి. రేపు బుధవారం సంతలో ఒక 'గాలిమర'ను కొను. దాన్ని చెట్టుపై కొమ్మలకి అమర్చావంటే... గాలి వీచినప్పుడు అది చేసే చప్పుడుకు పక్షులు రావడం తగ్గుతాయి. కొట్టివేతలు తగ్గి, కాత నిలుస్తుంది. సమయానుకూలంగా మార్కెట్టు చేసావంటే, ముందు కాయలు తరువాత పళ్లు. ఇక డబ్బులే డబ్బులు" చెప్పాడు గోవిందు.

ఆ మరునాడు...

శశిధర్ తండ్రితో పాటు తను కూడా సంతకి వెళ్లాడు. గాలిమరతో పాటు, ఓ చిక్కం అమర్చిన కాయలు కోసే కర్ర కూడా కొన్నాడు.

ప్రతిసారీ కాయల్ని కర్రతో కొట్టడం వల్లనో... చెట్టు కొమ్మలు ఊపడం వల్లనో, పై నుంచి క్రింద పడడంలో కొన్ని కాయలు పగిలి పాడయ్యేవి. అందువల్ల సంతలో సరైన రేటు పలికేవి కాదు. గోవిందు అన్నయ్య సలహా మేర అలా కాకూడదని, చిక్కం కర్ర కొనిపించాడు. నెలరోజుల తరువాత చిక్కం కర్రతో పెద్దవైన కాయలు కోసి మార్కెట్టుకి ఇచ్చాడు అచ్యుతరామయ్య.

ఇలాంటి జాగ్రత్తల వల్లే గోవిందు ఆదర్శ రైతు అయ్యాడు అనుకుంటూ. అలా రెండు నెలల పాటు వెనకేసిన డబ్బుతో శశిధర్ కోరుకున్న సైకిల్ ఇంటికొచ్చింది.

చెట్టుకి డబ్బులు కాయడం అంటే ఇదే కదా.

- పి.ఎల్.ఎన్.మంగారత్నం

సెల్ నెం. 9701426788

కనుక్కోండి చూద్దాం!

రాము ఒక నిమిషంలో మూడుసార్లు ఎగిరి రెండు పూలు కోయగలడు. అదే సోము రెండు నిముషాలలో 5 సార్లు ఎగిరి మూడు పూలు కోయగలడు. ఇద్దరు ఒకేసారి మొదలుపెట్టి 98పూలను కోసారు...అయితే ఇద్దరు ఎన్ని నిముషాలు ఎగిరారు. ఒక్కొక్కరు ఎన్నిసార్లు ఎగిరారు.

- చామర్తి వెంకట రామకృష్ణ

జవాబు: ఇద్దరు 28 నిముషాలు ఎగిరారు. రాము 84సార్లు ఎగిరి 56పూలను కోసాడు. సోము 70సార్లు ఎగిరి 42 పూలను కోసాడు

- ఓడిపోయిన అంశాన్ని మరింత తేలికగా ఆరంభించడానికి అపజయం ఒక మంచి అవకాశం

తేడాలు గుర్తించండి



పిల్లలూ! పైనున్న రెండు ఫోటోలలో కొన్ని తేడాలున్నాయి. అవేమిటో కనుక్కోగలరేమో జాగ్రత్తగా పరిశీలించి చూడండి.

చుక్కలు కలపండి



దారి చూపిస్తారా?



జత పరచండి

పదాలు కలపండి



L	A	É	C	H	F	I	L	E	M
D	M	Z	Q	N	E	G	R	O	N
B	O	K	U	Á	P	S	R	W	Ü
Ü	N	G	J	L	T	A	Y	V	A
Z	R	A	B	C	D	F	H	E	Ó
Á	U	X	R	O	É	L	N	R	G
E	M	O	R	A	V	I	P	D	B
D	A	Í	T	M	N	Ó	S	E	L
J	R	B	G	A	R	J	U	Y	A
A	R	Q	Ü	R	B	M	A	F	N
V	Ó	D	W	I	I	E	G	W	C
H	N	L	Z	L	C	S	I	M	O
O	R	Í	J	L	N	P	Ü	S	T
Y	A	U	R	O	J	O	E	Á	N
Q	W	M	Ó	L	V	F	Z	X	P

తేడాలు గుర్తించండి జవాబులు: 1. అమ్మాయి చేతికున్న వాచీకి బెల్టు లేదు 2. అమ్మాయి హెయిర్‌కి పెట్టుకున్న రబ్బరు బ్యాండ్‌లో తేడా 3. ఎలుక కలుగులో బ్లూ కలర్ ఉంది. అది స్థానం మారింది. 4. ఫోన్‌లో మార్పు ఉంది. 5. ఫోను వైరులో మార్పు 6.బల్లకి మూడో కాలు లేదు

సమస్యలను చిరునవ్వుతో ఎదిరించినవాడే లక్ష్యాన్ని చేరుకోగలుగుతారు

● పదబంధం - 132

1				★	2	★	3	4	5
	★	★	★	6		7	★	8	
9	10	11	12	★	12A		13	★	
	★	14		15		★	16	17	
★	18	★	19		★	20			★
21			★	22			★	23	24
25		★	26		★	27	28	★	
29		★		★	30	★	31	32	★
	★	33		34	★	35	★	36	37
38		★	39			★	40		

ఆధారాలు

అడ్డం

1. హిజ్రా (4)
2. స్త్రీ (3)
6. పల్లవి తర్వాత పాటని పూరించేది (3)
8. వాక్యాల సమూహం (2)
9. భర్త లేదా భార్య (4)
12A. శాపం కాదు (3)
14. జాతర (4)
16. సముద్రం (3)
19. 'పదము' అటుగా వస్తూ మధ్యలుప్తం (2)
20. అప్పట్లో లైఫ్‌బాయ్... ఇప్పుడీ సబ్బే బాగా సేల్ అవుతోంది (3)
21. లెఖ్ఖ (3)
22. 'అయ్యో రామా...మా ఇంటికొకసారి...?' అని అడగరూ (3)
23. కొన్ని ప్యాకెట్ల సముదాయం (2)
25. కుక్కకైనా, మేకకైనా వెనకాల ఇది సహజం (2)
26. రౌతు (2)
27. రైలు శబ్దం అటుగా (2)
29. 'లోపలి' అలాగే తలతెగింది (2)
31. అప్పట్లో రాధికది ఈ సీరియల్ బాగా ఫేమస్సోంది (2)
33. పక్షి (3)
36. జ్యాసు (2)
38. యుద్ధారంభ నాదం (2)
39. '....హరితం' జంట పదం? (3)
40. నదులన్నీ చివరికి కలిసేది ఇందులోనే కదా (3)

నిలువు

1. 'హాఫ్ పీస్' (4)
2. చిప్పులోనే సెలయేళ్ళు తొక్కేవి (4)
4. 'కోవ' పైకెగిరింది (2)
5. రుబ్బురోలులానే విసిరేది (4)
7. 'యుద్ధం' పైకెగిసింది (2)
11. ఒక ప్రముఖ వారపత్రిక (2)
13. 'జోకటం' క్రింది నుండి (3)
15. నున్నటిరాయి (4)
17. 'పౌడర్' అలాగే అస్తవ్యస్తం (3)
18. ఇదోరకం అందమైన పావురం (4)
20. పెట్టె (3)
21. మంచి మాట (5)
24. వోడాఫోన్‌కి ముందు పేరు? పైకి (2)
26. దర్పంగల హంస (4)
28. ఓణీ (2)
30. '35'తో కలిస్తే నాక్కాదు (1)
32. అగ్గిరేట్లు (3)
34. '30'తో జతకలిస్తే వచ్చేదే (1)
37. '40' అడ్డంలోనిదే (2)

నిర్వహణ: హుమయూన్ సంఘీర్

పదబంధం 131 - సమాధానాలు

1 ఇం	దూ	రు	★	2 ఆ	3 జ	★	4 వ	ర	5 ద
దు	★	★	6 దా	ల్చి	న	చె	క్క	★	హ
7 మ	8 డ	మ	తి	ప్ప	ని	★	9 లం	ఖ	10 నం
11 తి	బ	★	వ	★	★	12 శ్రీ	క	రం	★
★	13 ల్	14 చ	★	15 అ	16 వ	ని	★	★	17 స
18 ట	రో	ప	★	19 మ	న	వా	రు	★	వ
★	టి	★	20 లు	రు	ము	సు	★	21 ర	తి
22 పొం	★	23 క	ల	లు	★	24 డు	25 రు	ధీ	★
26 త	27 ల	రా	త	★	28 గుం	★	ర్డ	★	29 ఖు
30 న	వా	బు	★	31 ప్ర	జ	ల	మ	ని	షి

● వస్తువు పగిలితే శబ్దం మాత్రమే వస్తుంది గాని, మనసు పగిలితే నిశ్శబ్దం మాత్రమే మిగులుతుంది

భక్తుల సంఖ్యలో కాశీకే అగ్రస్థానం

● అమెరికా, చైనా తరువాత చైతన్యవంతమైన జవాన్లను కలిగిన మిలటరీ వ్యవస్థ మనదేశంలోనే ఉన్నదట.

● ప్రపంచ వ్యాప్తంగా తిరుపతి, కాశీకి వచ్చే భక్తుల సంఖ్యే ఎక్కువట.

● వంద మిలియన్ల సంవత్సరాల క్రితం భారతదేశం ఒక ద్వీపం.

లాంగ్ షేప్ ఎగ్ చూశారా?

ఓ పెద్ద మనిషి బార్‌కు వెళ్లాడు. ఓ బాటిల్ వైన్ తీసుకున్నాడు. మంచింగ్ కోసం బాయిల్డ్ ఎగ్స్ ఆర్డర్ చేశారు. సర్వర్ వైన్ బాటిల్‌ను దానితో పాటు కస్టమర్ ఆర్డర్ చేసిన బాయిల్డ్ ఎగ్‌ను అతని టేబుల్ మీద పెట్టి...గ్లాస్‌లోకి వైన్‌ను సర్వ్‌చేసి వెళ్లిపోయాడు. కస్టమర్ తన వైన్‌ను తాగుతూ...మంచింగ్‌కని తెచ్చిన బాయిల్డ్ ఎగ్స్‌ను తింటూ ఉన్నాడు. అరె ఆశ్చర్యం అన్ని పీసెస్... సేమ్ ఒకటే ఆకారంలో ఉన్నాయ్...అదెలా సాధ్యం. ఎగ్‌ను కట్ చేస్తే మధ్యలో పీస్ మాత్రమే పెద్దదిగా రావాలి. మిగతావి క్రమంగా సైజ్ తగ్గుకుంటూ ఉండాలి కదా... అలా కాకుండా. ఈ ఎగ్ ఏంటి? అన్ని పీసులు సమానంగా ఉన్నాయ్. అసలు ఇదెలా సాధ్యం, అని రెస్టారెంట్ మేనేజర్‌ను అడిగితే సార్ ఇవి డెన్మార్క్ ఎగ్స్. మామూలు ఎగ్స్‌లా కాకుండా ఇవి పొడవుగా ఉంటాయి. అందుకే వీటిని లాంగ్ ఎగ్స్ అంటారు. వీటిని ఇక్కడ స్పెషల్‌గా తయారుచేస్తారని చెప్పారు.

అరుదైన చేప

ఈ ప్రపంచంలో ఎన్నో వింతలు, విశేషాలు. కొన్ని కొన్ని సంఘటనలు నమ్మలేని విధంగా ఉంటాయి. ఇదెలా సాధ్యం అనే ఆశ్చర్యం కలుగుతుంది. సెంట్రల్ చైనాలో అలాంటి ఘటన ఒకటి చోటు చేసుకుంది. అక్కడ ఓ అరుదైన చేప అందరి దృష్టిని ఆకర్షిస్తోంది. ఈ చేప తల భాగం మనిషి ముఖాన్ని పోలి వింతగా కనిపిస్తోంది. నలుపు, గోధుమ రంగుల్లో ఉన్న ఈ చేప 36 సెంటీమీటర్ల పొడవు, 800 గ్రాముల బరువు ఉంది. విశేషమేంటంటే ఈ చేప కళ్లు, నోరు, ముక్కు భాగం మనిషికి ఉన్నట్టే ఉన్నాయి. ఈ చేప ఫొటోలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. హునన్ ప్రావిన్స్‌లో పుగంగ్ సిటీలో ఈ చేప కనిపించింది.

జీబ్రాలు గుర్తించలేని రంగు?

● ప్రపంచంలో 70వేల రకాల సాలీళ్లు ఉన్నాయి.

● ఒంటెకు కోపమొస్తే గట్టిగా ఉమ్ముతుంది.

● డెన్మార్క్‌లో మనుషులకంటే రెండు రెట్లు పందులు అధికంగా ఉన్నాయి.

● జీబ్రాలు నారింజ రంగును గుర్తించలేవు.

● ఆరోగ్యకరమైన ఆవు జీవితకాలంలో రెండులక్షల గ్లాసుల పాలు ఇస్తుంది.

● ఆవుపాలలో కంటే మేకపాలలో కొవ్వు పదార్థాలు ఎక్కువగా ఉంటాయి.

● చికెన్‌లో ఉండే అమైనో ఆమ్లం మ్యూకస్ పొరను బలపరుస్తుంది.

వృద్ధుల విరమణ వయస్సు పెంపు

● చాక్‌లెట్లలో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు గుండె జబ్బులు, క్యాన్సర్ రాకుండా చాలా వరకూ కాపాడతాయి.

● బ్లూబెర్రీస్ డయేరియాకు కారణమయ్యే బ్యాక్టీరియాను నశింపజేసే శక్తి ఉంది.

● వృద్ధుల జనాభా పెరుగుతున్న నేపథ్యంలో కొన్ని దేశాలు పదవీ విరమణ వయసును పెంచాయి. జర్మనీ, స్పెయిన్ దేశాలు 65 నుంచి 67 ఏళ్లకు, ఫ్రాన్సు 60 నుంచి 68 ఏళ్లకు పెంచాయి.

మనదేశంలోనే...

● ప్రపంచంలో ఎక్కడా లేని మసీదులు ఎక్కువగా మన ఇండియాలో ఉన్నాయట. మన దేశంలో ఉన్న మసీదుల సంఖ్య దాదాపు మూడు లక్షలట.

● లక్నోలోని సిటీ మాంటిస్సోరి స్కూల్‌లో 45,000 విద్యార్థులు ఉన్నారట. ప్రపంచ అతిపెద్ద సంఖ్యలో విద్యార్థులు కలిగిన స్కూల్ ఇదేనట.

నిజం చాటడానికి బ్రతక ప్రయత్నించకు, నిజాయితీగా బ్రతకడానికే నిజంగా ప్రయత్నించు ●

వారఫలాలు

11-09-2016 నుంచి 17.09.2016 వరకు

- చిర్రావూరి అనంత్

సెల్. నెం. 9440055103

మేషం: (అశ్వని, భరణి, కృత్తిక 1. పా)

ఆదాయ మార్గాలు మెరుగౌతాయి. కుటుంబ వ్యవహారాలలో జాగ్రత్త అవసరం. ప్రత్యర్థుల నుండి సమస్యలు ఎదుర్కొనవచ్చు. పనులలో మీకు బాధ్యత ఎక్కువగా ఉంటుంది. శ్రమ అధికంగా ఉండే సూచనలు కనిపిస్తున్నాయి. ఆరోగ్య విషయంలో చిన్నచిన్న చికాకులున్నా వైద్యున్ని సంప్రదించడం ద్వారా వాటిని అధిగమించగలుగుతారు. కోర్టు వ్యవహారాలలో విజయం కష్టసాధ్యమవుతుంది. "శ్రీరామ జయ రామ జయ జయ రామ రామ" అనే మంత్రం చేసుకోవడం మంచిది.

వృషభం: (కృత్తిక 2,3,4పా, రోహిణి, మృగశిర 1,2 పా)

రావలసిన డబ్బు సకాలంలో చేతికందటం కష్టసాధ్యం. వాయిదాలున్నప్పటికి పనులు సానుకూలంగా పూర్తి అవుతాయి. గత కొద్దికాలంగా వాయిదా పడుతున్న పనుల విషయంలో సానుకూలత ఏర్పడుతుంది. ఆర్థిక విషయాలలో మెరుగుదల కనిపిస్తుంది. గతంలోని పెట్టుబడులకు ప్రయోజనం సిద్ధిస్తుంది. ప్రభుత్వాధికారుల అనుకూలతతో తత్సంబంధిత వ్యవహారాలు సానుకూలమౌతాయి. "శ్రీదత్తశ్శరణం మమ" అనే మంత్రం చేసుకోవడం మంచిది.

మిథునం: (మృగశిర3, 4 పా, ఆర్ద్ర, పునర్వసు1, 2, 3పా)

మిత్రులు శ్రేయోభిలాషుల యొక్క సహాయ సహకారాలు మెరుగౌతాయి. మీ బాధ్యతాయుతమైన నడవడికకు తగిన గుర్తింపు లభిస్తుంది. సమయానికి తగిన నిర్ణయాలు తీసుకోవడంలో మీ సహకారం మిమ్మల్ని ఆశ్రయించిన వారికి సత్ఫలితాలను అందిస్తుంది. నూతన వ్యాపారాలకు పెట్టుబడులకు అవకాశాలు లభించే సూచనలున్నాయి. తల్లి తత్సమానులైన వారి ఆరోగ్యం కొంత ఆందోళన కలిగించవచ్చు. క్రీం అచ్యుతానంద గోవింద అనే మంత్రం చేసుకోవడం మంచిది.

కర్కాటకం: (పునర్వసు 4 పా, పుష్యమి, ఆశ్లేష)

స్థిరమైన ఆర్జనకు మార్గం సుగమమౌతుంది. విశేషమైన కార్యక్రమాలకు హాజరు కావడం సంభవించవచ్చు. మీ కృషికి తగిన గౌరవ సత్కారాలకు సూచనలు ఉన్నాయి. స్థిరాస్తుల క్రయవిక్రయాలలో లాభాలను సముపార్జించగలుగుతారు. రుణ సంబంధమైన మీరు చేసే ప్రయత్నాలు సానుకూలమైన ఫలితాలను ఇస్తాయి. శ్రీ గణేశ ఋణం ఛింధి అనే మంత్రం చేసుకోవడం ద్వారా రావలసిన బకాయిలు సకాలంలో చేతికందుతాయి.

సింహం: (మఖ, పుబ్బ, ఉత్తర 1 పా)

బాధ్యతలు పెరుగుతాయి. స్త్రీ జన సహకారంతో ఆర్థిక ప్రయోజనాలు సిద్ధించే అవకాశం ఉండవచ్చు. వ్యాపారాలలో పెట్టుబడులకు ఇతరుల సహకారం అనుకూలమైన ప్రయోజనాన్ని సిద్ధింపజేస్తుంది. విహారయాత్రలు, లేదా దూర ప్రాంతాలకు ప్రయాణాలు చేసే అవసరం ఏర్పడవచ్చు. ఉద్యోగస్తులకు అభివృద్ధికి అవకాశాలు ఏర్పడతాయి. ఆధ్యాత్మిక మార్గంలో ఉన్న వారికి గురువుల అనుగ్రహం. "శ్రీ దత్త శరణ మమ" అనే మంత్రం చేసుకోవడం మంచిది.

కన్య: (ఉత్తర 2,3,4 పా, హస్త, చిత్త 1,2 పా)

పనుల నిర్వహణలో ఆలస్యాలు కాకుండా జాగ్రత్త పడడం మంచిది. మీ అభిమతాన్ని అనుసరించి పనులు జరిగే అవకాశాలున్నా మీ పర్యవేక్షణ అవసరం. సమాజంలో గౌరవం లభిస్తుంది. ఉద్యోగస్తులకు అధికారుల నుండి ప్రయోజనాలు చేకూరతాయి. సంతానాభివృద్ధి సంబంధమైన విషయమై మీరు ఆశ్రయించిన వ్యక్తుల నుండి సహకారం లభిస్తుంది. "కాలకాలం మహాకాలం కాలాతీతం నమామ్యహం" అనేమంత్రం చేసుకోవడం మంచిది.

తుల: (చిత్త 3, 4 పా, స్వాతి, విశాఖ 1, 2, 3 పా)

కార్యోన్ముఖులై ఉన్నందువలన తగిన ప్రయోజనాలను పొందగలుగుతారు. మీ నిర్వహణా దక్షత తగిన కొత్త బాధ్యతలను మీరు స్వీకరించేలా చేస్తుంది. ఉద్యోగస్తులకు ప్రమోషన్లకు అవకాశాలకు మార్గం సుగమమౌతుంది. ఇతరుల నుండి సహకారాన్ని ఆశించినప్పటికి ఫలితం కనిపించకపోవచ్చు. సేవక వర్గ సహకారానికి, పనులలో సానుకూలత ఏర్పడడానికి "శ్రీ లక్ష్మీ వాణీ విషేవితాయై నమః" అనే మంత్రం చేసుకోవడం మంచిది. ఉద్యోగ ప్రయత్నాలలో ఉన్నవారికి అవకాశాలు దొరికే సూచనలున్నాయి.

వృశ్చికం: (విశాఖ 4 పా, అనురాధ, జ్యేష్ఠ)

ఉన్నత స్థాయి అధికారులతో పనులు సానుకూలమయ్యే సూచనలున్నాయి. శ్రమ అధికంగా ఉంటుంది. పనులలో జాప్యం వలన చివరి నిమిషంలో పని ఒత్తిడి ఎక్కువగా ఉండే సూచనలు కనిపిస్తున్నాయి. స్థిరచరాస్తుల క్రయ విక్రయాలు అంత లాభప్రదంగా ఉండకపోవచ్చు. గృహసంబంధమైన వ్యవహారాలలో సానుకూలత కోసం, వాస్తుపరమైన దోష నివారణకు, "చింతామణి గృహాంతస్థా శ్రీమన్నగరనాయికా" అనే మంత్రం చేసుకోవడం మంచిది.

ధనుస్సు: (మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ 1 పా)

బంధు వర్గ సహకారం వలన పనులు సులువు పూర్తి అయ్యే అవకాశాలను సద్వినియోగం చేసుకునే ప్రయత్నం మంచిది. ప్రదేశం మార్పుకోసం/బదిలీల కోసం ప్రయత్నం చేసే వారికి సానుకూలత ఉన్నప్పటికి ఒకటికి రెండుసార్లు ఆలోచించి ముందడుగు వేయడం మంచిది. స్త్రీజన సహకారం లభిస్తుంది. వ్యక్తిగత విషయాలలో ఇతరుల జోక్యం మీకు శ్రేయస్కరం కాదు. "మృత్యుంజయా త్రాసహరా తులసీ రోగనాశినీ" అనే మంత్రం చేయడం మంచిది.

మకరం:(ఉత్తరాషాఢ2,3,4, శ్రవణం, ధనిష్ఠ1, 2పా)

ఘర్షణలకు దూరంగా ఉండే ప్రయత్నం చేయడం మంచిది. వ్యాపారాలలో లాభాలు సమానంగా ఉండవచ్చు. దీర్ఘకాలికమైన పెట్టుబడుల విషయంలో తొందరపాటు మంచిది కాదు. స్థిరచరాస్తుల అమ్మకాలకు అనుకూలమైనసమయం. "శ్రీ వరాహాయ ధరణ్యుద్ధారకాయ నమః"అనే మంత్రం చేసుకోవడం మంచిది. పనులు వాయిదా పడకుండా వీలైనంత త్వరలో పూర్తిచేసుకోవడం మంచిది. ఇతరులపై బాధ్యతలను విడిచిపెట్టడం మంచిది కాదు.

కుంభం: (ధనిష్ఠ3,4, శతభిషం,పూర్వాభాద్ర 1,2,3 పా)

వృత్తి వ్యాపారస్తులకు లాభదాయకంగా ఉంటుంది. కాంట్రాక్టు వ్యాపారస్తులకు తదనుబంధమైన వ్యాపారస్తులకు కొత్త అవకాశాలు లభించే సూచనలున్నాయి. మధ్యవర్తిత్వ వ్యవహారాలలో పనులు సానుకూలమౌతాయి. మాట విలువ బాగుంటుంది. ఇతరులు సమస్యలను పరిష్కరించుకోడానికి మిమ్మల్ని ఆశ్రయించవచ్చు. "వాగధీశ్వర్యై నమః" అనే మంత్రం చేసుకోవడం ద్వారా అపార్థాలను తొలగించుకునే ప్రయత్నాలలో అనుకూలత సిద్ధిస్తుంది.

మీనం: (పూర్వాభాద్ర 4 పా, ఉత్తరాభాద్ర, రేవతి)

పిల్లలు విద్య పట్ల శ్రద్ధ ఎక్కువ చూపించవలసి ఉంటుంది. పనులను సమర్థవంతంగా పూర్తిచేయడంలో అనుభవజ్ఞుల సలహాలు సహకారం లభిస్తాయి. సేవక వర్గ సహకారం కోసం చేసే ప్రయత్నం సానుకూలమైన ఫలితాన్నిస్తుంది. మీరు పొందిన ప్రయోజనాలను సద్వినియోగం చేసుకోవడానికి తగిన సమయం ఆలస్యంగా రావచ్చు. "శ్రీరామ జయ రామ జయ జయ రామ రామ" అనే మంత్రం చేయడం మంచిది.

చదువు వెనుకబాటుకు వాస్తు కారణమా?

చివుకుల రాఘవేంద్ర శర్మ

ప్రశ్న : మా పిల్లలు చదువులో వెనుకబడి ఉంటున్నారు. అలాగే చదివిన చదువు పరీక్షల సమయంలో గుర్తుకు రాదు అంటారు. దీనికి కూడా వాస్తు కారణం అవుతుందా? చదువులో రాణించాలి. అంటే ఏం చేయాలి? పరిష్కారం తెలుపగలరు?

- ఉమాదేవి (కర్నూలు)

జవాబు: తప్పకుండా పిల్లల చదువు విషయంలో కూడా ఇంటి వాస్తు ముఖ్య భూమిక పోషిస్తుంది. చదువుకునే పిల్లలు తూర్పుముఖంగా కానీ ఉత్తర ముఖంగా కానీ చదువుకోవాలి. అలాగే పిల్లలు నిదురించే సమయంలో తూర్పు దిశగా తలపెట్టి నిదురించాలి. దీనివలన వాళ్లు చదివిన చదువు గుర్తుండి, పరీక్షలలో మంచి మార్కులతో పాస్ అవుతారు. అలాగే వాళ్లు చదువుకునే గదిలో సరస్వతీదేవి /గణేశునికి సంబంధించిన శ్లోకాలు ఎప్పుడూ వినపడేలా ఉండాలి. దీని వలన కూడా వాళ్లకి మానసికంగా ప్రశాంతత ఉండి, వాళ్ళు చదువు కునేలా చేస్తుంది. ఈ చిన్న వాస్తు పరిష్కారాలు చేయండి. శుభం కలుగుతుంది.

కొత్త ఇంటి వాస్తు ప్రభావం ఉంటుందా?

ప్రశ్న : గురువుగారూ? మేము నూతనంగా గృహనిర్మాణం మొదలు పెట్టాం. కానీ ఈ ఇంటి నిర్మాణం మొదలు పెట్టిన దగ్గర నుండి అనుకోకుండా ఏదో ఒక సమస్య వస్తున్నది. ఇటీవల నాకు అనుకోకుండా బండి యాక్సిడెంట్ జరిగింది. అది ఈ ఇంటి ప్రభావమేనా? దీనికి పరిష్కారం తెలుపగలరు?

-ఆర్. యాదవ్ (సిరిసిల్ల)

జవాబు: మీరు నిర్మిస్తున్న ఇంటికి నైరుతిలో దోషం ఉంది. అనగా మీరు నిర్మిస్తున్న ఇంటికి నైరుతి మూలను పెంచుతూ నిర్మాణం చేస్తున్నారు. అందువలననే ఇలా జరిగింది. ముందుగా ఆ పెరిగిన నైరుతిని వేరు చేయండి. తద్వారా మీకు గల సమస్యలు తొలగి పోతాయి. శుభం.

దేవాలయా స్థలాల్లో ఉండచ్చా?

ప్రశ్న : దేవాలయాలకు సంబంధించిన స్థలాలలో నివసించవచ్చా? నివసిస్తే ఏమైనా దోషాలా? తెలుపగలరు?

- రాజేంద్ర (నిజామాబాద్)

జవాబు: దేవాలయాలకు సంబంధించిన స్థలాలలో నివసించరాదు. దీనివలన మానసికమైన సమస్యలు వస్తాయి. ఈ దేవాలయ స్థలాలలో దేవాలయంలో పూజలు నిర్వహించే పూజారులు మాత్రమే నివసించవచ్చు.

కమర్షియల్ కాంప్లెక్స్‌లో ప్రాబ్లమా?

ప్రశ్న :మేము ఇటీవల ఒక కమర్షియల్ కాంప్లెక్స్‌లో ఒక షాపును కొన్నాం. షాపు కొన్న దగ్గర నుండి చాలా సమస్యలు వస్తున్నాయి. ఎందువలన? ప్లాన్ పరిశీలించి తగు సూచనలు ఇవ్వగలరు?అలాగే అందులో ఎటువంటి నష్టాలు రాకుండా మేము వ్యాపారం నిర్వహించేలాగా సూచనలు చేయండి?

- త్రినాథరావు (ఒంగోలు)

జవాబు: మీరు పంపిన ప్లాన్ పరిశీలించడం జరిగింది. ఈ షాపునకు నైరుతి మూలలో లిఫ్ట్ ఉన్నది. అందువలననే మీకు ఎక్కువగా సమస్యలు వస్తున్నాయి. మీరు లిఫ్ట్‌కు సంబంధించిన దోషాలు రాకుండా ఉండటానికి సంబంధించి నివార్త పద్ధతులు ఉంటాయి. వాటికోసం ఒకసారి సంప్రదించండి.

దిక్కులు తిరిగి ఉండచ్చా?

ప్రశ్న : మేము నివసిస్తున్న ఇంటికి దిక్కులు తిరిగి ఉంటాయి. అంటే తూర్పుదిశ అనుకున్నది ఆగ్నేయం అవుతున్నది. అలా ఉండవచ్చునా? మాకు సమస్యలు చాలా వస్తున్నాయి? నివారణ తెలుపగలరు?

- చిన్నరెడ్డి (గుత్తి)

జవాబు: దిక్కులు తిరిగిన స్థలంలో నివసించడం వల్ల కొత్త సమస్యలు కలుగుతాయి. ముఖ్యంగా మీరు నివసిస్తున్న ఇంటికి ఆగ్నేయం, రోడ్డు వలన ఆడవారికి అనారోగ్య సమస్యలు, ఇంట్లో చిన్న చిన్న తగాదాలు, కేసులు, బంధువులతో అకారణ శత్రుత్వం లాగే ఇంకా కొన్ని సమస్యలు ఉంటాయి. దిక్కులను మార్చడం వీలుకాదు కాబట్టి, దీనికి సంబంధించి దోషనివారణ యంత్రాలు ఉంటాయి. ఒకసారి సంప్రదించండి. శుభం.

శంకుస్థాపన సమయంలో ఏం చేయాలి?

